



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 176 | గురువారం 7 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 176 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 THURSDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00




# మంత్రులకు డెడ్ లైన్

## సింగపూర్ చర్చలు, లిక్కర్ కేసు ఇక.. తేల్చి చెప్పిన చంద్రబాబు..!

అమరావతి: ఏపీ మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభించ నున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణ విధి విధానాలకు ఆమోద ముద్ర వేసారు. కొత్త బార్ పాలసీ కి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తన సింగపూర్ పర్యటన వివరాల పైన మంత్రులకు సీఎం చంద్రబాబు వివరించారు. మంత్రులకు పని తీరు పైన సీఎం కీలక సూచనలు చేసారు. ఉచిత బస్సు పథకం వేళ.. ఆటో కార్మికులను పిలిచి మాట్లాడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్ అధికారిక అజెండా తరువాత మంత్రులకు పలు కీలక సూచనలు చేసారు. ఏడాది కాలం పాలన పూర్తి కావటంతో ఇక మంత్రులు సమర్ధవంతంగా పని చేయాలని నిర్దేశించారు. ఇక ఉదాసీనంగా ఉంటే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. వచ్చే కేబినెట్ భేటీలో మంత్రులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను ప్రెజెంటేషన్ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభానికి ముందే ఆటో డ్రైవర్లతో చర్చించాలని మంత్రి మనోహర్ సూచించారు. మంచి సూచనగా పేర్కొన్న చంద్రబాబు.. వెంటనే ఆటో సంఘాలను పిలిచి మాట్లాడాలని నిర్దేశించారు.తన సింగపూర్ పర్యటన గురించి మంత్రులకు చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న పరిణామాల కారణంగా సింగపూర్ వాళ్లు ఏపీకి రావటానికి సిద్దంగా లేరని వివరించారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానని వివరించారు.కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు.కొత్త జిల్లాల పేర్లు మార్పు ఇతర సాంకేతిక అంశాలపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సీఎం మంత్రి వర్గ ఉప సంఘానికి సూచించారు. గతంలో ఉన్న గందరగోళ పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. మంత్రి వర్గ ఉప సంఘం వెంటనే సమావేశం అయి కొత్త జిల్లాల పేర్లు.. ఇతర సమస్యలపై దృష్టి పెట్టాలని చంద్రబాబు ఆదేశించారు.మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని 15 న ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. ఆ రోజున చాలా కార్యక్రమాలు ఉంటాయని.. అయినా, టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. అదే విధంగా లిక్కర్ కేసుల్లో అరెస్టులపై ఎవరూ మాట్లాడవద్దని.. విచారణకు అనుగుణంగా అధికారులు వ్యవహరిస్తారని సీఎం స్పష్టం చేసినట్లు సమాచారం.

# బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే.. గొప్ప ముందడుగు అవుతుంది: రాహుల్ గాంధీ



దిల్లీ: కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు.బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు."కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలు"అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# మాట తప్పడు..మడమ తిప్పడు..

## నారా లోకేష్.. ఇదే నిదర్శనం!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు యువ గళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి యువ గళం పాదయాత్ర పేరుతో పాదయాత్ర చేసిన చంద్రబాబు తనయుడు నారా లోకేష్, అప్పుడు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.అంతేకాదు వారికి ఆ సమస్యలను పరిష్కరిస్తానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం నారా లోకేష్ మరొక హామీని నెరవేర్చారు. కర్నూలులోని అశోక్ నగర్ నగరపాలక సంస్థ పంప్ హౌస్ ప్రాంతంలో నాలుగు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న 150 మంది గూడెం కొట్టాల నిరుపేదలకు శాశ్వత గృహ పట్టాలను పంపిణీ చేయించారు నారా లోకేష్.గూడెం కొట్టాల ప్రాంతంలో చాలాకాలంగా నిరుపేద ప్రజలు పూరి గుడిసెల్లో నివసిస్తున్నారు. ఈ ప్రజలు శాశ్వత పట్టాల కోసం చాలా సంవత్సరాలుగా ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. ఎందరిని అభ్యర్థిస్తున్నా, వీళ్ళ గోడును పట్టించుకున్న నాధుడే లేడు. ఈ క్రమంలో యువ గళం పాదయాత్రలో భాగంగా కర్నూలుకు వచ్చిన నారా లోకేష్ ను అప్పటి కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టీజీ భరత్ నేతృత్వంలో గూడెం కొట్టాల వాసులు కలిశారు.ఈ జీవో ద్వారా కోట్లాది రూపాయల విలువైన ఎకరం స్థలాన్ని నిరుపేదలకు కేటాయించారు. ప్రస్తుతం మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా 150 మంది నిరుపేదలకు శాశ్వత ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. దీంతో నారా లోకేష్ తాను ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నట్టు అయింది.

# నూతన బార్ పాలసీ సహా పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం



అమరావతి: రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం మోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు.మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు.పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు.. 'గల్వాన్' ఘటన తర్వాత తొలిసారి!



దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు లో ఆయన పాల్గొననున్నారు.గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే.తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది.చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన 'షాంఘై సహకార సంస్థ' సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే.మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో రష్యా మాత్రం భారత్‌కు మద్దతుగా నిలుస్తోంది. ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఆ 65 లక్షల ఓటర్ల వివరాలు సమర్పించండి

## ఈసీని ఆదేశించిన సుప్రీం



న్యూఢిల్లీ : బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఎన్నికల సంఘం ఇటీవల ముసాయిదా విడుదల చేసిన సంగతి తెలిసిందే.తాజాగా తొలగించిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను సమర్పించాలని సుప్రీంకోర్టు ఈసీని ఆదేశించింది. ఇందుకోసం ఈనెల 9 వరకు గడువు ఇచ్చింది.బిహార్‌లో ఈసీ ఓటర్ల ప్రత్యేక సవరణను నిర్వహించడాన్ని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీవో గతంలో సుప్రీంలో సవాల్ చేసింది. ఈసీ ముసాయిదా విడుదల నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలు వెల్లడించాలంటూ మరో దరఖాస్తు దాఖలు చేసింది. దీనిపై అత్యున్నత న్యాయస్థానంలో బుధవారం విచారణ జరగ్గా.. ఇప్పటికే రాజకీయ పార్టీలకు వివరాలను సమర్పించిన నేపథ్యంలో ఎన్‌జీవోకు కూడా వాటిని అందించాలని ఆదేశించింది. రాజకీయ పార్టీలకు జాబితా ఇచ్చినప్పటికీ.. తొలగింపునకు గల కారణాలు తెలపలేదని ఎన్‌జీవో తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ప్రస్తుతం జాబితా వివరాలను మాత్రమే అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వెల్లడిస్తుందని స్పష్టంచేసిం ది.ఈసందర్భంగా పోల్ ప్యానెల్ సిబ్బంది ఓటరు జాబితా నుంచి కొంతమంది ఓటర్లను ఉద్దేశపూర్వకంగా తీసేశారని ఎన్‌జీవో తరఫు న్యాయవాది ఆరోపించారు. ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఈనెల 12న విచారిస్తామని, అక్కడ మీ వాదనలను వినిపించవచ్చని న్యాయస్థానం పేర్కొంది. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ ఈసీ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తవడంతో దానికి సంబంధించిన ముసాయి దాను ఇటీవల విడుదల చేసింది. ఇది రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ప్రతిపక్ష పార్టీలు ఈసీ చర్యను తీవ్రంగా తప్పుబడుతున్నాయి.

# నానో ఎరువులతో పైరుకు ఆదరవు

- వినియోగంపై అన్నదాతలకు అవగాహన పెంచండి
- ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా చూడండి
- ఏపీ మార్క్‌ఫెడ్ ఇగ్నైట్ సెల్‌ను సందర్శించిన కలెక్టర్ లక్ష్మీశ

విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడకుండా అన్నదాతలకు అవగాహన కల్పించాలని.. పంట నాణ్యత, ఉత్పత్తిని పెంచడంతో పాటు డబ్బును, సమయాన్ని ఆదా చేసే నానో ఎరువులుపై అన్నదాతలకు సమన్వయ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఏపీ మార్క్‌ఫెడ్ ఇగ్నైట్‌సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించిన వివిధ పంటల కనీస మద్దతు ధరలు, ఏపీ మార్క్‌ఫెడ్ రైతులకు అందిస్తున్న సేవలు, సీఎం ఎయిడ్, సీఎం యాప్, మార్క్ రే ఈ-ఆక్షన్ ప్లాట్‌ఫామ్ తదితర వివరాలతో రూపొందించిన పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. అదేవిధంగా నానో యూరియా, నానో డీఏపీ, నానో జింక్, నానో కాపర్ తదితర ఎరువుల బాటిళ్లను పరిశీలించారు. నానో ఎరువులను తేలిగ్గా స్ప్రే చేయగలిగే కిసాన్ డ్రోన్ పనితీరును పరిశీలించారు. నానో ఎరువుల వల్ల దాదాపు 50 శాతం మేర ఎరువుల ఆదా అవుతుందని.. పంట రకాలు, వివిధ దశల్లో వినియోగించాల్సిన మోతాదు, స్ప్రేయర్ల వినియోగం తదితరాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో




వీటిపై అవగాహన కల్పించాలన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌లో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో స్థూల విలువ జోడింపు (జీవీఏ)ను పెంచేందుకు, రైతుల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకునేలా చేయడంలో మార్క్‌ఫెడ్ అధికారులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఉత్పాదితాలు అందించడంతో పాటు మార్కెటింగ్‌లోనూ విశేష సేవలు అందిస్తున్న మార్క్‌ఫెడ్ అధికారులు అన్నదాతల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కె.నాగమల్లిక, మార్క్‌ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు

- డిజిటల్ కంటెంట్‌తో పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక శిబిరాలు
- షెడ్యూల్ ప్రకారం నిర్వహణకు చర్యలు తీసుకోండి
- ఈగల్ క్లబ్స్ క్రియాశీలంగా వ్యవహరించేలా చూడాలి: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారం దిశగా పయనిస్తూ జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దే క్రమంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని.. షెడ్యూల్ ప్రకారం నిర్వహణకు కృషిచేయాలన్నారు. ఇందులో ఈగల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను కీలకపాత్ర పోషించేలా చూడాలన్నారు. స్వల్ప నిడివితో ఆడియో, వీడియో ప్రదర్శనలు, పీపీటీ ప్రజంటేషన్, సందేహాల నివృత్తి, ఇంటరాక్షన్ వంటివాటితో అరగంట పాటు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్




అంటే ఏమిటి? డ్రగ్స్ ఏ రూపాల్లో చొచ్చుకొస్తున్నాయి? వీటిని ఉపయోగిస్తున్న వారిని గుర్తించడం ఎలా? సున్నితంగా సమస్యను ఎలా పరిష్కరించాలి? తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. హాట్‌స్పాట్స్‌ను గుర్తించి.. ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించాలని, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**నషా ముక్త్ భారత్ అయిదేళ్ల ప్రయాణం:**

మాదకద్రవ్యాల వినియోగం అనేది తీవ్రమైన శారీరక, మానసిక సమస్యలకు కారణమవుతోందని.. సమాజాన్ని కలవరపాటుకు గురిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 2020, ఆగస్టు 15న నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ)ను ప్రారంభించడం జరిగిందని.. కార్యక్రమం ప్రారంభమై అయిదేళ్లు అవుతున్న సందర్భంగా ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు విస్తృత స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీలు, వాకథాన్‌లు, వెబినార్లు, సెమినార్లు, పోటీలు వంటివి నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 13న పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఇలా ప్రతిచోటా జిల్లా, రాష్ట్రం, దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి శక్తి మేరకు కృషిచేస్తాననే ప్రతిజ్ఞ చేయించాలని.. కార్యక్రమాల వివరాలను ఎన్ఎంబీఏ మొబైల్ అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ.. సమన్వయ శాఖల అధికారులతో కలిసి సే నో టు డ్రగ్స్, డ్రగ్స్ వద్దు .. స్కిల్స్ ముద్దు, ఈగల్ టోల్‌ఫ్రీ నంబరు 1972 ,ఈగల్ క్లబ్స్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాడ్రేవు కామరాజు, ఏసీపీలు కె.వెంకటేశ్వరరావు, కె.లతా కుమారి, ఈగల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి

బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని.. సమష్టి కృషితో, పటిష్ట భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అన్నారు.బుధవారం కానూరులోని రీజనల్ ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అధ్యక్షతన ఎన్‌టీఆర్ జిల్లా కు సంబంధించి సమన్వయ సమావేశం జరిగింది. బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం- 2009, బాలల న్యాయ చట్టం-2015, పోక్సో చట్టం-2012, బాలల హక్కుల చట్టం-2005 తదితరాలపై స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ విద్య తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బి.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీలు, ఈగల్ క్లబ్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, శక్తి కమిటీలు తదితరాలతో పాటు ఫిర్యాదుల బాక్సు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. బాలబాలికల హక్కుల పరిరక్షణకు, రక్షణ-సంరక్షణకు సమష్టి కృషి అవసరమన్నారు. అనాథ పిల్లలు, తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న చిన్నారులకు వసతి పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు నిషేధ, పర్యవేక్షణ కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటుచేసి, బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చేందుకు కృషిచేయాలన్నారు. ఎక్కడైనా అనాథ పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలని.. పిల్లలకు స్పాన్సర్‌షిప్ కింద నెలకు రూ. 4 వేలు అందుతాయని తెలిపారు. బాలబాలికలకు సంపూర్ణ




ఆరోగ్యం, పౌష్టికాహారం, ఆరోగ్యకార్డుల జారీ తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి దిశానిర్దేశం చేశారు. వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ విభాగం, వన్ స్టాప్ సెంటర్ తదితర విభాగాల అధికారులతోనూ సమీక్షించి ఆయా శాఖల పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా డీఈవో యూవీ సుబ్బారావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐవో బి.ప్రభాకర్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రవి భార్గవ్, సాంఘిక సంక్షేమ అధికారి బి.రమాదేవి, మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆశారాణి, సీడీపీవోలు, ఎంఈవోలు, డీసీపీయూ సిబ్బంది, వివిధ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ -తోట సీతా రామలక్ష్మి....

భీమవరం పట్టణం తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు మద్దుల రాము ఆధ్వర్యంలో భీమవరం టౌన్ 28,26 వార్డులలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్నినిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిట్ బ్యూరో సభ్యు రాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 25వ తేదీ నుండి స్మార్ట్ రేషన్ కార్డులు కూటమి ప్రభుత్వం పంపిణీ చేయనున్నదని తెలిపారు.టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏపీ మహిళా సాధికార సహకార చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలను దివాలా తీయించి అవినీతికి పాల్పడి అక్రమంగా సంపదను దోచుకున్నారని నిధులు కొరతఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు.టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ స్థానికుల సమస్యలను తెలుసుకునేందుకే ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక వార్డుల్లోని డ్రైనేజీ శానిటేషన్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభి స్తుందన్నారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి



మైలబత్తుల ఐజాక్ బాబు రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ టిడిపి నాయకులు ఎద్దు యేసుపాదం ఎండి నౌషాద్ గంటా త్రిమూర్తులు కోళ్ల నాగబాబు కోండ్రు శ్రీనివాస్ మాంతి గణపతి గోలగాని రమేష్ యలమంచిలి శ్రీనివాస్ మరపట్ల శ్యాంబాబు మల్లువలస రాము పడమట నరసింహమూర్తి కొత్తపల్లి అప్పలరాజు వేగేశ్న సుబ్బరాజు నేదునూరి గంగాధర్ తిలక్ మండవల్లి ఈశ్వర్ నల్లం గంగాధర్ ములుగుర్తి శ్రీనివాస్ ఎండి షాబు ఎండి ఫిరోజ్ బండి రాజేష్ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ గుల్లంకి శ్రీదేవి క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు వార్డ్ కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# కేంద్రమంత్రి శ్రీనివాసవర్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు...



భీమవరం

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకి లయన్స్ క్లబ్ అధ్యక్షులు, మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు,అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి అధ్యక్షులు, మార్నింగ్ కాఫీ క్లబ్ పి. ర్. ఓ భట్టి ప్రోలు శ్రీనివాసరావు లు బుధవారంపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రతినిధిగా తన పదవీ కాలంలో నరసాపురం పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తూ అనేక ప్రగతి పథకాలను ప్రజలకు అందిస్తూ అనేక ప్రాజెక్టుల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర రాష్ట్రంగా నిరంతరం శ్రమిస్తున్న అభినవ రాజకీయ నాయకులు అన్నారు.

# సోమవారం గ్రామంలో నూతన మ్యాజిక్ డ్రైన్ సందర్శించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఇంగిరాల



**కంచికచర్ల**

నందిగామ మండలం, సోమవారం గ్రామంలో బుధవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రైన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య , గ్రామ సర్పంచులు మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, కూటమినేతలు స్థానికులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో ఈ మ్యాజిక్ డ్రైన్ వ్యవస్థ ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.శ్రీమతి తంగిరాల సౌమ్య తన ప్రసంగంలో, "మ్యాజిక్ డ్రైన్ వ్యవస్థ గ్రామంలో మురుగునీటి సమస్యలను పరిష్కరించడమే కాకుండా, దోమల బెడదను తగ్గించి, అంటురోగాల నివారణకు దోహదపడుతుంది. ఈ వ్యవస్థ తక్కువ ఖర్చుతో నిర్మాణం కావడం, భూగర్భ జలాల పునరుత్పత్తికి సహాయపడటం వంటి ప్రయోజనాలు గ్రామీణ ప్రాంతాలకు వరంగా మారాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక ఉపాధి హామీ శ్రామికులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించాము," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మాట్లాడుతూ, "ఈ మ్యాజిక్ డ్రైన్ వ్యవస్థ సోమవారం గ్రామంలో పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము," అని అన్నారు. ఈ మ్యాజిక్ డ్రైన్ వ్యవస్థ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించబడింది. ఇది సాంప్రదాయ డ్రైనేజీ వ్యవస్థల కంటే ఖర్చు తక్కువగా ఉండి, వర్షపు నీరు ఇంకిపోయేలా చేయడం ద్వారా బురద సమస్యను నివారిస్తుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొని, ఈ నూతన వ్యవస్థను స్వాగతించారు.శ్రీమతి తంగిరాల సౌమ్య చివరిగా, "ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి కొత్త దిశను అందిస్తున్నాము. సోమవారం గ్రామంలో ఈ మ్యాజిక్ డ్రైన్ వ్యవస్థ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నాము," అని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమం గ్రామంలో పరిశుభ్రత మరియు అభివృద్ధికి ఒక కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది, మరియు స్థానిక ప్రజలు ఈ చొరవకు పూర్తి మద్దతు తెలియజేశారు.

# 45 రోజుల్లోగా డేగా పురం-కొమరాడ రోడ్డు పనులు పూర్తి

## రూ.1.14 కోట్లతో డేగా పురం-కొమరాడ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం :** భీమవరం మండలం డేగాపురం నుండి కొమరాడ రోడ్డు పనులకు మంగళవారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) శంకుస్థాపన చేశారు. రూ 1.14 కోట్లతో నాబార్డు నిధులతో 1350 మీటర్ల సీసీ రోడ్డు, బిటి రోడ్డును వేస్తున్నామని, నెల 15 రోజుల్లోగా ఈ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నామని, గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, గ్రామస్థులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా తాళ్ళరేవు సంతపేట సెంటర్లో మాజీమంత్రి, ఉద్యమ నేత స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్రావు 72వ జయంతి కార్యక్రమం

తాళ్లరేవు ఆగస్టు 06 : వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవింద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక సామాజిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంపన రామకృష్ణ, వెంటపల్లి నూకరాజు, ఎంపీటీసీ సభ్యులు పోతుల రత్నకుమారి, కోరుకొండ కిరణ్ కుమారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు, నాయకులు కొపనాతి నాగరాజు, చిట్టూరి చలపతి, బొంతు మోహన్, కొటికలపూడి చంద్రశేఖర్, పెయ్యల కొండబాబు, రేవు నాగేశ్వరరావు, సంగాని దాసు, పందిరిపల్లి రాజేష్, గునిపే విష్ణు, పిల్లి మణికంఠ, బాబి, దిలీప్, నేరేడుమిల్లి స్వామి నీలపాల శ్రీను, నేల శ్రీను ముర్రే అన్నవరం తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై కూటమి హయాంలో పెరిగిన దాడులు

- లిక్కర్ స్కామ్లో అందరూ జైలుకే
- ఖనిజాల అప్పగింత కోసం ఆదివాసీలపై అరాచకం
- బీజేపీ హయాంలో 14.50 లక్షల కోట్ల రుణ మాఫీలో లక్ష కోట్ల అవినీతి
- ఈవీఎం ట్యాంపరింగ్ల వల్లే బీజేపీ విజయం
- 2029లో కేంద్రంలో కాంగ్రెస్ విజయం ఖాయం
- సిడబ్లుసి మాజీ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్



కాకినాడ ఆగస్టు 06 : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని వాటిని అరికట్టక పోగా నష్టం కలిగించే విధంగా ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యుసి మాజీ సభ్యుడు చింతా మోహన్ విమర్శించారు. అలాగే చత్తీస్గడ్, అరకు ప్రాంతాల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో సంపద, ఖనిజాలను కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అప్పగించేందుకు ఆదివాసీలను అనేక రకాలుగా హింసించి చంపుతోందని కొందరికి పురుషాంగాన్ని కూడా తొలగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో మద్యం పాలసీ విధానంలో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని వారిలో ఉన్న ప్రతి ఒక్కరు జైలుకి వెళ్ళడం ఖాయమన్నారు. అలాగే బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ల కాలంలో పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు అప్పులు 14 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని ఈ రుణమాఫీ వల్ల బీజేపీ పెద్దలకు లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. 2014, 2019, 2024లలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేంద్రంలో అధికారంనకు వచ్చేందుకు ఈవీఎంలను ట్యాంపరింగ్లను చేసిందని చింతా మోహన్ చెప్పారు. బుధవారం చింతా మోహన్ కాకినాడలోని ఓ హొటల్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దళితులను విడగొట్టి వారితో ఆట్లాడుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు పెరిగిపోయానని టీటీడీ దేవస్థానంలో దళిత ఉద్యోగులు, దళిత అధికారులను తొలగించడమే కాకుండా అందులో ఉన్న అంగళ్లలో దళితులకు దుకాణాల కేటాయించలేద న్నారు. అలాగే వర్గీకరణ పేరుతో దళితులను విడగొట్టి వారిలో వైష్యమ్యాలను రెచ్చగొట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు అతను సొంత నియోజకవర్గం కుప్పంలో అభివృద్ధి అనేది లేదని అక్కడ అరాచకం రాజ్యమేలుతోందని ఒక మహిళను చెట్టుకు కట్టిన పరిస్థితి చూస్తే అరాచక రాజ్యంగా కుప్పం తయారయిందన్నారు. హైదరాబాదును నేనే నిర్మించానని చెప్పుకున్న చంద్రబాబు కుప్పంకు ఏ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. హైదరాబాదును అభివృద్ధి చేసింది చంద్రబాబు వల్ల కాదని అక్కడ ఉన్న పరిస్థితులు కారణమేగాక అభివృద్ధికి మాజీ ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ అవలంబించిన విధానాలు వల్లే హైదరాబాద్ జాతీ స్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో బ్యాంకింగ్ స్కాములు బాగా పెరిగిపోయాయని గడచిన 11 ఏళ్లలో 100 కోట్లు పైబడి బకాయి పడిన పారిశ్రామికవేత్తలకు 14.50 లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ కోసం బ్యాంకు ఖాతాలో నిల్వ ఉంచుకున్న పేదల ఖాతాలపై పన్నువేసిందన్నారు. బీజేపీ తొలి నుండి ఈవీఎం ట్యాంపరింగ్లను చేసి గెలుస్తుందని ఈ విషయాన్ని తాను నిరూపించిన సంగతిని మోహన్ గుర్తు చేశారు. 2014లో సుమారు 114 సీట్లలో బీజేపీ ట్యాంపరింగ్ చేసి గెలిచినట్లుగా తాను చెప్పానన్నారు. గత ప్రభుత్వం మద్యం కుంభకోణంలో వేలాది కోట్లు చేతులు మారాయని ఆ మద్యం ముడుపుల్లో ఉన్న ప్రతి ఒక్కరు జైలుకెళ్లడం ఖాయమన్నారు. ప్రతి కొనుగోలుపై జిఎస్టి వసూలు చేసే ప్రభుత్వాలు మద్యం కొనుగోలుకు జగన్ ప్రభుత్వం నగదు తీసుకోవడం ఏమిటంటే మోహన్ ప్రశ్నించారు. మద్యం కుంభకోణంనకు గతంలో అవినీతికి పాల్పడిన జయలలిత, కేజ్రీవాల్, కవితలు జైలుకెల్లారని ఇప్పుడు జగన్ జైలుకి వెళ్ళడం ఖాయమన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు సంతోషంగా భూమి ఇవ్వలేదని వారిని బెదిరింపు చర్యలు చేసి భూములు సేకరించారన్నారు. రాజధానికి వెయ్యి ఎకరాలు సరిపోతుందని ఆయన చెప్పారు. రాజధాని ప్రాంతంలో కొద్దిగా గొయ్యి తవ్వితే నీరు వస్తుందని అందువల్ల రాజధాని ఏర్పాటు విషయంలో చంద్రబాబు పునరాలోచించుకోవాలని సూచించారు. 2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇప్పటికే పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్లో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని మోహన్ అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలకు ప్రజలకు ఓటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని చింతా మోహన్ చెప్పారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు పాల్గొన్నారు.

# జిల్లా లో పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టం గా అమలు చేయాలి



కాకినాడ(ఆగస్టు 06 : ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ (పీసీపీఎన్డీటి) చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో పీసీపీఎన్డీటి చట్టం అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను చర్చించారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్షలు రూపుమాపేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్, వాట్సాప్ నెంబర్ ల గోడ పత్రికను జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో పీసీపీఎన్డీటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లాలో మొత్తం 17 ప్రభుత్వ, 141 ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. గత జులై నెలలో 27 ఆకస్మిక తనిఖీలు, 13 ఆపరేషన్లు చేయడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగాకొత్తగా ఏర్పాటు చేసేందుకు మూడు, రెన్యూవల్ కొరకు రెండు, యంత్ర పరికరాలు మార్పుకు రెండు, యంత్ర పరికరాలు యాడింగ్ ఒకటి, క్లోజర్ అనుమతులకు మూడు, ఉద్యోగుల మార్పుకు ఒకటి ధరఖాస్తులకు కమిటీ ఆమెదం జారీ చేసిందన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800- 425- 3368, వాట్సాప్ నెంబర్ 9494113365 కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పీసీపీఎన్డీటి చట్టంలో నిర్ధేశించిన నిబంధనలు అన్ని స్కానింగ్ సెంటర్లలో తప్పని సరిగా పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్, అధనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, డీసీహెచ్ఎస్ డా ఎస్.స్వప్న, డీఐవో డా.కెవి సుబ్బరాజు, ఎపీపీ డి.నాగబాబు, జీజీహెచ్ రెడీయాలజీ హెచ్ఓడి డా. బి.అనురాధ, స్వచ్ఛంద ప్రతినిధులు కె.వెంకటరావు, పి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహర్షి గోపాలకృష్ణ

## రికార్డు స్థాయిలో 97 సార్లు మెగా రక్తదానం: గోపాలకృష్ణకు ప్రముఖుల అభినందనలు



కాకినాడఆగస్టు 06 : నిజజీవితంలో ప్రజల ముందు ఒక ప్రభుత్వ ఉద్యోగి.. ప్రజల వెనుక ఒక మానవతావాది.. మనసు నిష్కల్మషం.. ఆలోచన సేవా మార్గం.. పెద్దలు సూచించిన బాటలో ప్రయాణం.. రక్తదాతగా ఆయన పేరు లిఖితం.. అలుపెరుగని దాత.. ఎందరో మానవతావాదులు ఆయనకు స్ఫూర్తి ప్రదాత.. ఆయనే అనుసూరి గోపాలకృష్ణ ఆయన స్వగ్రామం మండపేట నియోజకవర్గం రాయవరం మండలంలోని ఒక మారుమూల గ్రామం కురకాళ్లపల్లి. ఈయన వృత్తి రీత్యా మొన్నటి వరకు రాయవరం మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక ప్రభుత్వ ఉద్యోగిగా చేస్తూ అనంతరం సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో హెల్త్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ.. నిర్విరామంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ నేటితో 97వ సారి రక్తదానం చేసిన మానవతా మూర్తి గోపాలకృష్ణ ఎందరికో ఆదర్శం. ఎందరికో అత్యధికసార్లు రక్తదానం చేసిన దాతగా గోపాలకృష్ణ నిలవడం అభినందనీయం.రక్తం అందక ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదనే మంచి మనసుతో బ్లడ్ బ్యాంకులను స్థాపించిన మానవతామూర్తుల ఆశయాలను ముందుకు తీసుకెళు _న్న ముఖ్యులలో గోపాలకృష్ణ ఉండటం అభినందనీయం.ఆ దేవదేవుడు హెల్త్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణకు ఆయురారోగ్యాలు, సుఖఃసంతోషాలు కలుగజేయాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా ప్రజలు అందరూ కోరుకుంటున్నారు.


# ఏ ఎస్ డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో లైబ్రరీ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల గదులు ప్రారంభోత్సవం




కాకినాడ ఆగస్టు 06 : స్థానిక అన్నవరం సత్యవతీ దేవి డిగ్రీ కళాశాలలో ఓఎన్జీసీ వారు సిఎస్ఆర్ ఫండ్స్ క్రింద గతంలో మంజూరు చేసిన 32.87 లక్షలతో లైబ్రరీ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల గదుల పునర్నిర్మాణం పనులు పూర్తి అయిన సందర్భంగా ఓఎన్జీసి ఎక్స్యూటివ్ డైరెక్టర్ రత్నేష్ కుమార్ ప్రెసిడెంట్ ఓ ఓ ఎం ఎస్ కాకినాడ శ్వేత సింగ్ వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నేష్ కుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు డాక్టర్ వి. అనంతలక్ష్మి అధ్యక్షత వహించి కళాశాల అభివృద్ధికి ఆర్థికంగా తోడ్పడుతున్న ఓఎన్జీసీ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి శాలువా కప్పి మెమెంటోతో సత్కరించారు. శ్రీరత్నేష్ కుమార్ రాబోయే విద్యా సంవత్సరంలో కొన్ని క్రొత్త తరగతి గదులు నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమం ఫిజికల్ డైరెక్టర్ కెప్టెన్ జీ ప్రమీలరాణి, లైబ్రేరియన్ లైబ్రరీ ఇన్చార్జ్ డాక్టర్ ఎం. సులక్షణ అసిస్టెంట్ లైబ్రరీ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సువర్చల,ఐక్యూఐసి కోఆర్డినేటర్ ఎం. వసంతలక్ష్మి డిగ్రీ మరియు జూని యర్ కళాశాలల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలో విద్యార్థులు వరి నాట్లు నాటుట

## విద్యార్థులుకు పంటలు, వరి సాగు పై అవగాహన కల్పించడం



కరప ఆగస్టు 06 : కరప మండలం నడకుదురు గ్రామం మండల ప్రజా పరిషత్ మోడల్ పాఠశాల నడకుదురు నెంబరు1 కరప మండలం నందు విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా స్థానికంగా గల పంట పొలంకు పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయుడు వాకాడ వెంకటరమణ తీసుకుని వెళ్లి విద్యార్థులచే వరి నాట్లు, నాటూటపంటలు పెంచుట గురించి అవగాహన కల్పించారు, విద్యార్థులు ఏరువాక సాగు గురించి తెలుసుకున్నారు. స్థానికంగా గల రైతులతో విద్యార్థులు ముచ్చటించారు. పంట ఎదుగుదల,కలుపు తీయడం, ఎరువులు వేయడం, మందుల పిచికారి, గురించి తెలుసుకున్నారు.పంటను చేతికి వచ్చేవరకు అన్నదాత 180 రోజులు పాటు ఎంతో శ్రమ పడతారని తెలుసుకున్నారు.మొదలగు విషయాలు అన్ని రైతులను అడిగి తెలుసుకుని విద్యార్థులు,పంటలు సాగు గూర్చి పూర్తి అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వాకాడ వెంకటరమణ మాట్లాడుతూ తమ పిల్లలకు తరగతి గదులు పాఠశాలల్లోనే చదువు కాకుండా పరిశీలించడం, స్వయ అనుభవం ద్వారా వారికి గుర్తుకుంటుందని మంచి అవగాహ పొందుతారనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కె మేరీ రత్నకుమారి, ఉపాధ్యాయులు బుంగ రాంబాబు, కె విజయలక్ష్మి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# డా అడ్డాల సేవలు అభినందనీయం: అడబాల రత్న ప్రసాద్

## డా అడ్డాల జన్మదినం సంధర్భంగా వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ




కాకినాడ ఆగస్టు 06 : రమణ య్యపేట వద్ద ఉన్న అడబాల ట్రస్టు కార్యాలయంలో ప్రముఖ దంత వైద్యులు , కాకినాడ ఐడిఎ శాఖ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ తన పుట్టినరోజు ను పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జన్మదినోత్సవాన్ని ఆడంబరంగా జరుపుకునే స్థోమత ఉన్నా కూడా పేద కుటుంబాలకు చెందిన వృద్ధుల సమక్షంలో జరుపుకోవాలనే తలంపుతో తన పుట్టినరోజును జరుపుకుంటున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ సేవా తత్పరత అభినందనీయ మన్నారు. వారి పూర్వీకులు నుండి కుటుంబమంతా సేవా తత్పరతతో కొనసాగడం అభినందనీయమన్నారు .ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ లు డాక్టర్ అడ్డాల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ- జానకిరామ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీ నగేష్ , బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బా రావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# లగ్జరీ కార్లు, బౌన్సర్లతో హడావుడి.. ఎంపీ కుమారుడినంటూ మోసాలు, వీడు మామూలోడు కాదు

అమరావతి ఈజీగా డబ్బు సంపాదించడం కోసం రకరకాల మోసాలకు పాల్పడుతున్న ఒక కేటుగాడిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాయిల వెంకటేశ్వర్లు అలియాస్ విక్రాంత్‌రెడ్డి.. డాక్టర్, ఎంపీ కుమారుడు, నగల వ్యాపారిగా నమ్మబలికి ప్రజలను మోసం చేస్తున్నాడు. ఇతనిపై రెండు తెలుగు రాష్ట్రాల్లో 14 కేసులు నమోదయ్యాయి. పెళ్లి పేరుతో మోసం చేయబోతుండగా పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి మోసగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈజీ మనీకి అలవాటు పడుతున్న కొందరు కేటుగాళ్లు రకరకాల మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ క్రైమ్స్‌తో పాటు తమను తాము సెలబ్రెటీలుగా చెప్పుకుంటూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా.. ఓపీకి చెందిన ఓ కేటుగాడు.. డాక్టర్, నగల దుకాణ యజమాని, ఎంపీ కుమారుడినంటూ రకరకాల వేషాలు వేసి ప్రజలను మోసగిస్తున్నాడు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) పోలీసులు ఆ నకిలీగాడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన వాయిల వెంకటేశ్వర్లు అలియాస్ విక్రాంత్ రెడ్డి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్. ఈజీ మనీకి అలవాటు పడిన వెంకటేశ్వర్లు మోసాలకు పాల్పడుతున్నాడు. 2017 నుంచి మోసాలు చేయడం మొదలుపెట్టిన ఇతను.. పబ్బులు, జల్సాలకు అలవాటుపడ్డాడు. ఇటీవలి కాలంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రిలో న్యూరోసర్జన్‌గా పనిచేస్తున్నానని చెప్పుకుంటూ పలువురిని మోసం చేశాడు. ఆ తర్వాత ఎంపీ కుమారుడిగా అవతారం ఎత్తి హైదరాబాద్‌కు మకాం మార్చాడు. తాను ప్రముఖుడినని నమ్మించడానికి ఖరీదైన కార్లను అద్దెకు తీసుకుని, బౌన్సర్లను నియమించుకునేవాడు.

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య..

### చెవుల్లో గడ్డిమందు పోసి దారుణ హత్య



హైదరాబాద్: కరీంనగర్‌లో ఓ భార్య తన భర్తను కిరాతకంగా చంపించింది. వేధింపులు, వివాహేతర సంబంధంతో ప్రియుడితో కలిసి భర్త హతమార్చింది. భర్తకు మద్యం తాగించి.. ఆపై చెవుల్లో గడ్డి మందు పోసి కిరాతకంగా అంతమ్నొందించింది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. భర్త వేధింపులు, వివాహేతర సంబంధం ఈ రెండు కారణాలతో ఒక భార్య తన ప్రియుడితో కలిసి భర్తను అత్యంత దారుణంగా హత్య చేయించింది. మద్యం తాగించి ఆపై చెవుల్లో గడ్డిమందు పోసి కిరాతకంగా అంతమ్నొందించింది. ఈ దారుణ ఘటన కరీంనగర్‌లో సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు భార్యతో పాటు ఆమె ప్రియుడిని, హత్యకు సహకరించిన మరో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మరో బాంబ్ పేల్చిన ట్రంప్.. బంగారం ధరల్లో ఊహించని మార్పు.. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ కిసాన్‌నగర్‌కు చెందిన ఐలవేణి సంపత్ (45) జిల్లా గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేసేవాడు. అతనికి భార్య రమ, కొడుకు భరత్ ఉన్నారు. సంపత్ మద్యానికి బానిస కావడంతో నిత్యం ఇంట్లో గొడవలు జరిగేవి. మద్యం మత్తులో భార్యను వేధించడం, కొట్టడం చేసేవాడు. ఇదే సమయంలో భార్య రమకు అదే ప్రాంతానికి చెందిన కర్రె రాజయ్యతో వివాహేతర సంబంధం ఏర్పడింది. భర్త వేధింపులు భరించలేక, ప్రియుడు రాజయ్యతో పెరిగిన సాన్నిహిత్యంతో రమ భర్తను చంపాలని నిర్ణయించుకుంది. జూలై 29న సంపత్ ఎప్పటిలాగే ఇంట్లో గొడవపడి బయటికి వెళ్లిపోయాడు.అదే రోజు రాజయ్య, తన స్నేహితుడు కీసరి శ్రీనివాస్‌తో కలిసి సంపత్‌ను బొమ్మకల్ రైల్వే ట్రాక్ వద్దకు మద్యం పార్టీకి పిలిచాడు. సంపత్ మద్యం మత్తులోకి జారుకున్న తర్వాత రాజయ్య రమకు ఫోన్ చేసి హత్యకు అనుమతి తీసుకున్నాడు. రమ హత్యకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో రాజయ్య, శ్రీనివాస్ తమవెంట తెచ్చిన గడ్డిమందును సంపత్ చెవిలో పోశారు. అది మెదడుకు వ్యాపించటంతో సంపత్ మరణించాడు.హత్య తర్వాత రమ ఏమీ తెలియనట్లుగా నటించి, కొడుకు భరత్, ప్రియుడు రాజయ్యతో కలిసి సంపత్ ఆచూకీ కోసం వెతుకుతున్నట్లు డ్రామా ఆడింది. ఆగస్టు 2న సంపత్ మృతదేహం లభ్యం కావడంతో.. కొడుకు భరత్ తన తండ్రి మృతిపై అనుమానం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు భరత్ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు మొదలుపెట్టారు. ముందుగా ఇంట్లో జరిగిన గొడవలు, ఆ తర్వాత రమ ఫోన్ కాల్ డేటాను పరిశీలించారు. రమను గట్టిగా విచారించగా.. ఆమె తన ప్రియుడు రాజయ్య, అతని స్నేహితుడు శ్రీనివాస్‌తో కలిసి భర్తను చంపించినట్లు ఒప్పుకుంది. ఈ ముగ్గురినీ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

## సంచలన నిర్ణయం.. 82 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు


హైదరాబాద్: తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో నకిలీ హాజరు వ్యవహారం కలకలం రేపుతోంది. ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా హాజరు నమోదులో అవకతవకలు జరిగాయని గుర్తించారు. ముఖ్యమంత్రి ఫోటోను కూడా వాడి అటెండెన్స్ వేసిన ఘటనలు వెలుగులోకి రావడంతో మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇలా నకిలీ హాజరు నమోదు చేసిన 533 మంది పంచాయతీ కార్యదర్శులను గుర్తించారు. విచారణ అనంతరం వీరికి నోటీసులు అందజేస్తున్నారు. ఈక్రమంలో ఓ జిల్లాలో అధికంగా 82 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆ వివరాలు..తెలంగాణలో పంచాయతీరాజ్ శాఖలో ప్రస్తుతం నకిలీ అటెండెన్స్ వ్యవహారం పెను దుమారాన్ని రేపుతోంది. విధులకు హాజరు, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రభుత్వం ఫేస్ రికగ్నైజేషన్ యాప్ విధానాన్ని అమలు చేస్తోంది. అయితే కొందరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు అతి తెలివి ప్రదర్శించి.. ఖాళీ కుర్చీలు, తప్పుడు ఫొటోలు.. ఆఖరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో కూడా వాడి.. అటెండెన్స్ వేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో నకిలీ హాజరు నమోదవ్వడంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో రంగంలోకి దిగిన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఫేక్ అటెండెన్స్ నమోదు చేసిన 533 మంది పంచాయతీ కార్యదర్శులను గుర్తించారు. వీరిపై జిల్లాలా వారిగా అధికారులు విచారణ జరుపుతున్నారు. అక్రమాలకు పాల్పడిన వారికి నోటీసులు అందజేస్తున్నారు. అలా ఒక్క జిల్లాలోనే ఏకంగా 82 మంది పంచాయతీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు అందజేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌లో అక్రమాలకు పాల్పడిన 82 మంది పంచాయతీ కార్యదర్శులను గుర్తించారు. వీరందరికి కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ 82 మంది పంచాయతీ సెక్రటరీలు డ్యూటీలకు వెళ్లకుండా ఇంటి వద్ద నుంచే యాప్‌లో తప్పుడు ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసినట్లు తేలింది. ఈ క్రమంలో అధికారులు వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే ఐదుగురు కార్యదర్శులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

## ఉచిత గ్యాస్ సిలిండర్ డబ్బులు రాలేదా.. ఇలా చేస్తే అకౌంట్‌లోకి డబ్బులు.. మంత్రి కీలక ప్రకటన



అమరావతి :దీపం పథకం ద్వారా కోటి మందికి ఫేజ్-1లో, 95 లక్షల మందికి ఫేజ్-2లో సబ్సిడీ అందించామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ఫేజ్-3లో సాంకేతిక సమస్యలు లేకుండా చూస్తామని.. గ్యాస్ డెలివరీ బాయ్స్ ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులకు రాయితీ జమ కాకుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అర్హులందరికీ పథకం ఫలాలు అందుతాయని తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తోంది. దీపం పథకం ద్వారా మొదటి దశలో కోటి మందికి, రెండవ దశలో 95 లక్షల మందికి సబ్సిడీ అందించారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పౌర సరఫరాల శాఖపై నాదెండ్ల మనోహర్ సమీక్ష నిర్వహించారు. మూడవ దశలో సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ సబ్సిడీ అందేలా చూస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే అధికారులకు సూచనలు జారీ చేశామన్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గ్యాస్ రాయితీ సక్రమంగా జమ కాకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు మంత్రి మనోహర్. కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ గ్యాస్ సిలిండర్ రాయితీ డబ్బులు బ్యాంకు ఖాతాకు జమ కాకపోతే లబ్ధిదారులు టోల్‌ఫ్రీ నంబరు 1967కి సమస్యను తెలియజేయాలని సూచించారు. అలాగే వెంటనే వారి గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి.. ఈకేవైసీ, ఎన్‌పీసీఐతో మ్యాపింగ్ ప్రక్రియ సక్రమంగా జరిగాయో లేదో చూసుకోవాలన్నారు. ఆగస్టు 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టామని, చట్టాల్లో మార్పులు తెచ్చామని చెప్పారు. గత సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొని రూ.12 వేల కోట్లు చెల్లించామన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించేందుకు అధికారులు పనిచేయాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ ప్రజలకు మంచి సేవలు అందించడానికి ప్రయత్నిస్తోందన్నారు.నెలలో 15 రోజులు రేషన్ సరుకులు ఇస్తున్నామన్నారు మంత్రి మనోహర్. ప్రతి నెలా 26 నుంచి 30 వరకు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటికే సరుకులు పంపిస్తున్నామన్నారు. రేషన్ పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. ఆగస్ట్ 25 నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తామన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా చూస్తున్నామని.. దీని కోసం చట్టాల్లో మార్పులు కూడా చేశామన్నారు. లీగల్ మెట్రాలజీ శాఖ పనితీరును మెరుగుపరిచామన్నారు. గత సీజన్‌లో రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం సేకరించి రూ.12వేల కోట్లు చెల్లించామన్నారు.రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. విశాఖపట్నం పోర్టు ద్వారా జరుగుతున్న అక్రమ ఎగుమతులను అడ్డుకోవాలని కోరారు.. నిఘా పెంచాలని, సంయుక్త తనిఖీలు చేయాలని సూచించారు. రేషన్ బియ్యం నిల్వకు అనుమతి ఇవ్వొద్దని ఫ్రైట్ స్టేషన్లకు సూచనలు చేస్తామన్నారు పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ . రేషన్ బియ్యం స్టోరేజీకి అనుమతి ఇవ్వొద్దని ఫ్రైట్ స్టేషన్లకు సూచనలు చేస్తామన్నారు.దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ మూడో సిలిండర్ బుకింగ్ ఈ నెల 1 నుంచి ప్రారంభమైంది. మొదటి విడతలో గత ఏడాది నవంబరు 1 నుంచి ఈ ఏడాది మార్చి వరకు గ్యాస్ ఇచ్చారు. రెండో విడత ఏప్రిల్ నుంచి జులై వరకు అందించారు. కొంతమందికి సాంకేతిక సమస్యల వల్ల డబ్బులు జమ కాలేదు. వివరాలు నమోదు చేయడంలో తప్పులు జరిగాయి. అందుకే రాయితీ సొమ్ము జమ కాలేదు. వారి నుంచి ఫిర్యాదులు తీసుకుని పరిష్కరిస్తున్నారు.చాలా మందికి గ్యాస్ రాయితీ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ కావడం లేదు. లబ్ధిదారులకు రెండు మూడు బ్యాంకు ఖాతాలు ఉండటం దీనికి ఒక కారణం అంటున్నారు. ఆధార్ నంబర్ అనుసంధానం కాకపోవడం, గ్యాస్ కనెక్షన్ ఇచ్చిన ఖాతాకు ఈకేవైసీ పూర్తి కాకపోవడం కూడా కారణాలే అంటున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా పనిచేయకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడం లేదన్నారు.

## ఇద్దరు ఉద్యోగుల్ని సస్పెండ్ చేసిన టీటీడీ.. రాజకీయ నేతలతో లింక్



అమరావతి :టీటీడీ నలుగురు ఉద్యోగులపై చర్యలు తీసుకుంది. నిబంధనలు అతిక్రమించినందుకు ఈ చర్యలు తీసుకున్నారు. ఇద్దరిని సస్పెండ్ చేశారు.. మరో ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆఫీస్ సబార్డినేట్ శంకర్‌ను సస్పెండ్ చేశారు.. జూనియర్ అసిస్టెంట్ రామును కూడా సస్పెండ్ చేశారు. ఆలయంలోకి ప్రవేశించడానికి గల కారణాలు తెలియజేయాలని ఈ ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మరికొందరిపైనా చర్యలు తప్పవంటున్నారు.టీటీడీ సంచలన నిర్ణయం తీసుకుంది.. నిబంధనలు ఉల్లంఘించిన ముగ్గురు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు. రాజకీయ నాయకులతో కలిసి వ్యాపారాలు చేయడం, పెద్ద మొత్తంలో డబ్బు లావాదేవీలు చేయడం, క్వార్టర్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం వంటి ఆరోపణలు వచ్చాయి. విజిలెన్స్ విచారణలో ఉద్యోగులు తప్పు చేసినట్లు తేలింది. దీంతో ఇద్దర్ని సస్పెండ్ చేశారు. టీటీడీ క్రమశిక్షణా విభాగం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కొందరు ఉద్యోగులు టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని ఫిర్యాదులు అందాయి.వీరు రాజకీయ నాయకులతో కలిసి వ్యాపారాలు చేస్తున్నారని, భారీగా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారని ఆరోపణలు వచ్చాయి. అలాగే టీటీడీ క్వార్టర్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై టీటీడీ విజిలెన్స్ విభాగం విచారణ జరిపింది. విచారణలో ఉద్యోగులు నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించారు. టీటీడీ నియమావళిని అతిక్రమించి సంస్థ ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా వ్యవహరించినట్లు తేలింది. తిరుమలలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ కె.రాము, ఆఫీస్ సబార్డినేట్ ఎన్.శంకర్‌ను సస్పెండ్ చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది.వీరిద్దరితో పాటుగా తిరుపతిలో రాజకీయ నాయకులకు సేవ చేసినందుకు జూనియర్ అసిస్టెంట్ చీర్ల కిరణ్‌కు ఛార్జ్ మెమో ఇచ్చారు. టీటీడీ ఉద్యోగులు నిబంధనలు తప్పితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. తిరుమల కల్యాణకట్టలో పనిచేసే వెంకీపురం పవన్‌కుమార్, శ్రీనివాసమంగాపురంలో అర్చకులుగా ఉన్న బాలాజీ రంగస్వామికి కూడా నోటీసులు ఇచ్చారు. కొంతమంది ఉద్యోగులు రాజకీయ సభలకు వెళ్లారని గుర్తించారు.. అందుకే వీరందరికీ నోటీసులు జారీ చేస్తున్నారు. ఉద్యోగులు రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని టీటీడీ హెచ్చరిస్తోంది.గతేడాది అక్టోబరు 2న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల పర్యటనలో రద్దీ పెరిగింది. ఆలయ ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. విధుల్లో లేని ఉద్యోగులు పవన్‌ను చూడటానికి రావడంతో రద్దీ పెరిగిందని విజిలెన్స్ విభాగం తెలిపింది. ఈ ఘటనపై విచారణ జరిగింది. శ్రీనివాసమంగాపురంలో పనిచేసే అర్చకుడు బాలాజీ రంగకుమార్, తిరుపతి ఈఈ కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ చీర్ల కిరణ్ నిబంధనలు ఉల్లంఘించారని తేలింది. వారిద్దరూ డిప్యూటీ సీఎంను అనుసరించారని నివేదికలో తేల్చారు. సాధారణంగా ప్రముఖుల పర్యటనలో కొందరికి (ప్రొటోకాల్ సిబ్బంది, అర్చకులు, మేళం సిబ్బంది, అటెండర్లు, పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అనుమతి ఉంటుంది) మాత్రమే విధులను కేటాయిస్తారు. కానీ కొందరు ఉద్యోగులు నిబంధనలు ఉల్లంఘించారు. పవన్‌ను కలవాలనే ఉద్దేశ్యంతో ఆలయంలోకి ప్రవేశించారు. దీనివల్ల రద్దీ పెరిగిందని అధికారులు చెబుతున్నారు. మొత్తం మీద టీటీడీ ముగ్గురు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం చర్చనీయాంశమైంది. మరికొందరిపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

## ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి శుభవార్త.. ఇకపై అవి తక్కువ ధరకే, మంత్రి కీలక ప్రకటన



అమరావతి : రేషన్ పంపిణీతో పాటుగా రేషన్ కార్డుల విషయంలో ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గిరిజన ఉత్పత్తులను రేషన్ షాపుల్లో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గిరిజన సహకార సంస్థలతో త్వరలో ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు.ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందుతాయన్నారు. గిరిజన ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అంటే గిరిజనులు తయారు చేసిన వస్తువులు ఇకపై రేషన్ షాపుల్లో కూడా దొరుకుతాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది.. రేషన్ షాపుల్లో గిరిజన ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. గిరిజన సహకార సంస్థలతో త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నామని.. త్వరలోనే గిరిజన ఉత్పత్తులు రేషన్ షాపుల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. గిరిజనులు తయారు చేసిన వస్తువులు కూడా రేషన్ షాపుల్లో అమ్మకానికి పెడతామని.. దీనివల్ల గిరిజనులకు ఆదాయం వస్తుందని.. ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో రేషన్ సక్రమంగా అందడం లేదని చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో రేషన్ పంపిణీ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.. ఇందులో భాగంగా 69 సబ్ డిపోలను ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల రేషన్ పంపిణీ మరింత సులభం అవుతుందన్నారు.ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ తీసుకుంటున్న వారితో పాటు కొత్తగా మంజూరైన వారికి కూడా స్మార్ట్ కార్డులు ఇస్తామని చెప్పారు. విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. రేషన్ పంపిణీలో నగదు చెల్లింపు విధానం ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి డిజిటల్ వ్యాలెట్ విధానం ప్రవేశపెడతామని అన్నారు. దీనివల్ల ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులో ఉంటాయని..కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతి నెలలో 15 రోజులు పాటూ రేషన్ సరుకులు అందిస్తున్నారని..మరోవైపు ఏపీ ప్రభుత్వం నేతన్నలకు శుభవార్త చెప్పింది. చేనేత రంగానికి సహాయం చేయడానికి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీని ప్రభుత్వమే చెల్లిస్తుంది. కార్మికుల కోసం రూ.5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేస్తారు. నేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తారు. కార్మికుల కోసం రూ.5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత, జౌళి శాఖపై సమీక్ష నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం అయిన ఆగస్టు 7 నుంచి కొత్త నిర్ణయాలు అమలు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. వ్యవసాయం తర్వాత చేనేత రంగం చాలా ముఖ్యమైనదన్నారు చంద్రబాబు. ఈ రంగంపై ఆధారపడిన వారికి అండగా నిలవాలన్నారు. ఇటీవల చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయని అధికారులు సీఎంకు తెలిపారు. ఒకే జిల్లా-ఒకే ఉత్పత్తి విభాగంలో మొదటిసారి అవార్డు వచ్చిందన్నారు.. సీఎం అధికారులను అభినందించారు.

# భట్వాడిలో విరిగిపడిన కొండచరియలు..

## రోడ్డు దిగ్బంధం.. చిక్కుకున్న రెస్క్యూ బృందాలు



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో ధరాలిలో క్లౌడ్ బరస్ట్ వల్ల సంభవించిన విధ్వంసం తరువాత.. ఉత్తరకాశి నుంచి రిషికేశ్ వరకు రాత్రంతా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. సహాయక బృందాలు నిరంతరం ధరాలికి చేరుకుంటు న్నాయి. అయితే ఉత్తరకాశికి 20 కిలోమీటర్ల ముందు పర్వతం నుంచి శిథిలాలు నలు పానిలో రోడ్డుపై పడ్డాయి. ఈ రహదారి మొత్తం మూసుకుపోయింది. సహాయక బృందాలు (ఎన్ డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, ఐటిబిపి) ముందుకు సాగలేకపోతున్నాయి. ఉత్తరాఖండ్‌లో రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. వాతావరణ శాఖ ప్రకారం అనేక ప్రదేశాలకు రెడ్ అలర్ట్ జారీ చేయబడింది.వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన ప్రదేశాలలో హరిద్వార్, నైనిటాల్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలు ఉన్నాయి. సమాచారం ప్రకారం ఉత్తరకాశి నుంచి భట్వారీకి వెళ్లే మార్గం ఓంగి రోడ్డు కూలిపోయే దశలో ఉంది. ఎప్పుడైనా సంబంధాలు తెగిపోవచ్చు. ఐటీబీపీ, అంబులెన్స్ వాహనాలు ఆగిపోయాయి. భట్వారీ ఇక్కడి నుంచి 12 కి.మీ దూరంలో ఉంది. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయిందని వార్తలు వస్తున్నాయి.ధరాలిలో జరిగిన విపత్తు తర్వాత, అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. కొన్ని బృందాలు సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నప్పటికీ, రెస్క్యూ బృందం ఇంకా పూర్తిగా సంఘటనా స్థలానికి చేరుకోలేదు. అయితే కొండచరియలు విరిగిపడటం, రోడ్లు మునిగిపోవడం వల్ల, అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. అదే సమయంలో రక్షణ కోసం ధరాలికి వస్తున్న ఐటీబీపీ జవాన్లు కూడా మనేరి సమీపంలో చిక్కుకున్నారు. ముందున్న రోడ్డుపై పెద్ద పగుళ్లు ఉన్నాయి. దీంతో రోడ్డు ఎప్పుడైనా కొట్టుకుపోవచ్చు.ఐటీబీపీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులు దాదాపు 130 మందిని రక్షించారు. 70 మందికి పైగా గల్లంతయ్యి ఉండవచ్చని వర్గాలు తెలిపాయి. ఈ సంఖ్య 100 దాటవచ్చని చెబుతున్నారు. ధరాలి విపత్తులో ఇప్పటివరకు 5 మంది మరణించారు. గాయపడిన వారికి చికిత్స కోసం స్పెషల్ వైద్యుల బృందాలను ఏర్పాటు చేశారు. సహాయ చర్యలను వేగవంతం చేయడానికి, 2 ఐజీ ర్యాంక్ అధికారులు, 3 సీనియర్ ఐపీఎస్ అధికారులు, 11 మంది డిప్యూటీ ఎస్పీలతో సహా పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు.అదే సమయంలో పర్వతాలు, మైదానాలలో కుండపోత వర్షాల కారణంగా హరిద్వార్‌లోని గంగా నది నీటి మట్టం హెచ్చరిక రేఖను దాటింది. దీని కారణంగా గంగా ఘాట్‌లను ఖాళీ చేయించారు. లోతట్టు ప్రాంతాల గ్రామస్తులను అప్రమత్తం చేశారు. భారీ వర్షాల హెచ్చరిక కారణంగా బుధవారం కూడా జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు మూసివేయబడ్డాయి. ఆదివారం రాత్రి నుంచి అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా గంగా నది నీటి మట్టం కూడా పెరుగుతోంది. దీని కారణంగా సోమవారం గంగా నది నీటి మట్టం హెచ్చరిక రేఖకు దగ్గరగా చేరుకుంది. అయితే మంగళవారం గంగా నది నీటి మట్టం హెచ్చరిక రేఖను దాటింది. మధ్యాహ్నం 12 గంటలకు గంగా నది నీటి మట్టం 293.30 మీటర్లు, ఇది 293 మీటర్ల హెచ్చరిక రేఖ కంటే 30 సెంటీమీటర్లు ఎక్కువ. గంగా నది ప్రమాద గుర్తు 294 మీటర్లు.

# అమ్మను చంపిన ప్రాణ స్నేహితురాలు..

## అవన్నీ పట్టించుకోకుండా కూతురు ఏం చేసిందో తెలుసా..



అమరావతి :త్రివేణి, లక్ష్మి ఇద్దరూ స్నేహితులు.. గుంటూరు నగరంలోని తారకరామ నగర్ కు చెందిన త్రివేణి.. గుజ్జనగుండ్లకు చెందిన లక్ష్మి మధ్య స్నేహ బంధం ఉంది. త్రివేణి భర్త పవన్ కుమార్ వడ్డీ వ్యాపారం చేస్తుంటాడు. అయితే త్రివేణి తన బంగారు ఆభరణాలతో డబ్బులు తన స్నేహితుడైన రంజిత్ కు ఇచ్చింది. అయితే ఈ విషయం తన భర్తకు చెప్పకుండా దాచింది. కొద్దీ రోజుల తర్వాత పవన్ కుమార్ బంగారు ఆభరణాలు గురించి ఆరా తీశాడు. అయితే ఆ నగలు తన స్నేహితుడైన రంజిత్ కు ఇచ్చినట్లు త్రివేణి తన భర్త పవన్ కుమార్ కు చెప్పింది. త్రివేణి చెప్పింది నిజమా.. అబద్ధమా? అని తెలుసుకునేందుకు పవన్ కుమార్ వెంటనే రంజిత్ కు ఫోన్ చేసి నగలు గురించి అడిగాడు. దీంతో కంగారు పడిపోయిన రంజిత్.. త్రివేణి ఆభరణాలు కుదవ పెట్టి ఆ డబ్బులు ఆమె స్నేహితురాలైన లక్ష్మీకి ఇచ్చినట్లు చెప్పాడు. ఆ విషయం ఆ నోటా ఈ నోటా లక్ష్మి తల్లి అంజమ్మకు చేరింది. దీంతో ఆమె అగ్గిలం మీద గుగ్గిలం అయింది. తన కుమార్తె లక్ష్మీని చెడామడా తిట్టింది. ఇటువంటి విషయాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నావని ప్రశ్నించింది. తల్లి చెప్పినా వినకుండా తిడుతుండటంతో లక్ష్మి ఇంటి నుండి బయటకు వెళ్లిపోయింది. అయితే తన స్నేహితురాలి తప్పేమి లేదని చెప్పేందుకు త్రివేణి వాళ్ల ఇంటికి వచ్చి వాళ్ల అమ్మ అంజమ్మతో చెప్పే ప్రయత్నం చేసింది. అయితే త్రివేణి ఇంటికి వచ్చిన సమయంలో లక్ష్మి లేకపోవడం, త్రివేణిని చూసిన కోపంలో అంజమ్మ ఇద్దరిని కలిసి తిడుతుండటంతో ఆగ్రహానికి లోనైన త్రివేణి అంజమ్మపై చేయి చేసుకుంది.అంజమ్మ చెంపలపై త్రివేణి గట్టిగా కొట్టడంతో పళ్లు కూడా రాలిపోయాయి. ఆ దెబ్బకు కింద పడిపోయిన అంజమ్మ ప్రాణాలు విడిచింది. దీంతో కంగారు పడిపోయిన త్రివేణి స్నేహితురాలికి ఫోన్ చేసింది. వెంటనే లక్ష్మి ఇంటికి వచ్చింది. తన తల్లి చనిపోయిన విషయాన్ని చెప్పకుండా దాచే ప్రయత్నం లక్ష్మి చేసింది. అయితే బంధువులకు అనుమానం వచ్చి గట్టిగా నిలదీయడంతో త్రివేణి కొట్టడంతోనే తల్లి చనిపోయినట్లు ఒప్పుకుంది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఒత్తిడి చేయడంతో లక్ష్మీ స్నేహితురాలిపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# దేశ పాలనకు గుండెకాయ.. కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ :సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కర్తవ్య భవన్‌ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. కర్తవ్య భవన్ లోకి దశలవారిగా కేంద్ర మంత్రుల కార్యాలయాలను తరలిస్తారు. ప్రస్తుతం హోంశాఖతో పాటు విదేశాంగ శాఖ కార్యాలయాలను నార్త్ బ్లాక్ నుంచి కర్తవ్య భవన్ లోకి మార్చారు. కర్తవ్యభవన్‌లో మంత్రుల కార్యాలయాలను ప్రధాని మోదీ స్వయంగా పరిశీలించారు.భారతదేశ పాలనకు గుండెకాయలా నిలిచిన కొన్ని భవనాలు వాటి స్థితి మార్చుకుం టున్నాయి. ఈ మధ్యనే భారత ప్రభుత్వం కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని నిర్మించి, వందేళ్ల క్రితం నాటి రాతి కట్టడం నుంచి కార్యకలాపాలను కొత్త భవనానికి మార్చేసింది. ఈ క్రమంలోనే మరికొన్ని కీలక పాలన కార్యాలయాలు సైతం రాతి కట్టడాలను వీడి కాంక్రీట్ భవనాల్లోకి మారనున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కర్తవ్య భవన్‌ను



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.ఇప్పటి వరకు రైసీనా హిల్స్‌పై కొలువైన నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉండే ప్రధాని కార్యాలయం సహా రక్షణశాఖ, విదేశాంగ శాఖ, ఆర్థిక శాఖ, హోంశాఖ మంత్రిత్వ శాఖలు త్వరలో అక్కడి నుంచి ఖాళీ కానున్నాయి. వాటిని కొత్తగా నిర్మించిన కర్తవ్య భవన్‌కు తరలించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ కీలక శాఖలకు కేంద్రంగా నిలిచే కొత్త భవనం కర్తవ్య భవన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆరంతస్థుల ఈ భవనంలో 1.5 లక్షల చదరపు మీటర్లు ఉంది. ఇందులో హోం, విదేశాంగ శాఖలు ఉండనున్నాయి.ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం నార్త్‌బ్లాక్‌లో ఉన్న హోంశాఖ కార్యాలయాన్ని కర్తవ్య భవన్‌లోకి తరలిస్తున్నారు. ఈ కర్తవ్య భవన్‌లో 24 ప్రధాన సమావేశ గదులు, 26 చిన్న సమావేశ గదులు, 67 సమావేశ గదులు, 27 లిఫ్టులు ఏర్పాటు చేశారు. ఇందులో విదేశాంగ మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఎంఎస్ఎంఈమంత్రిత్వ శాఖ, సిబ్బంది, శిక్షణ శాఖ, పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ, ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయాలు ఉంటాయి.

# దొంగను పట్టుకునేందుకు ఓ రైతు ఏం చేశాడంటే

అమరావతి : మీ బైక్ లేదా కార్ ఎక్కడైనా పార్కింగ్ చేస్తే దొంగతనానికి గురైతే, వెంటనే తెలుసుకోవడానికి జీపీఎస్ వాడతారు కదా%ూ% అలానే గ్రామీణ ప్రాంతాల్లో, పంట పొలాల్లో దొంగలు వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పైపులు, స్ప్రింక్లర్లు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్ చేస్తున్నారు. వీరి బారినుంచి తన పొలాన్ని రక్షించుకోవడానికి ఓ రైతు వినూత్న ఆలోచన చేశాడు. దొంగల్ని పట్టుకోవడానికి టెక్నాలజీని ఆయుధంగా మార్చాడు.శ్రీ సత్య సాయి జిల్లా, పెనుకొండ మండలం సత్తార్‌పల్లికి చెందిన రైతు అశోక్ రెడ్డి పొలంలో గత కొంతకాలంగా డ్రిప్ పైపులు, వ్యవసాయ పరికరాలు తరచూ దొంగతనానికి గురవుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు మూడుసార్లు దొంగతనాలు జరిగాయి. దొంగల బారి నుంచి తమ వస్తువులు కాపాడేందుకు.. అశోక్ రెడ్డి కొన్ని రోజులు తన పొలంలోనే కాపలా కూడా కాశారు. కానీ ఎల్లప్పుడూ అక్కడే ఉండడం సాధ్యం కాదు కదా. అప్పుడు ఆ రైతు మనసులో ఓ ఆలోచన మెరిగింది. వ్యవసాయ పరికరాలకూ జీపీఆర్ఎస్ ట్రాకింగ్ అమర్చితే ఎలా ఉంటుందనే ఐడియా యూట్యూబ్ లో చూశాడు. వెంటనే అమెజాన్ నుంచి జీపీఆర్ఎస్ పరికరం ఆర్డర్ చేసి, తన పొలంలోని పరికరాలకు, డ్రిప్ పైపులకు అమర్చేశాడు.రెండు రోజుల క్రితం తెల్లవారుజామున 4 గంటలకు జీపీఆర్ఎస్ పరికరం సిగ్నల్ మార్చింది. పొలంలో ఉండాల్సిన డ్రిప్ పైపులు మళ్లీ ఓ వేరే లొకేషన్‌లో కనిపించాయి. వెంటనే అప్రమత్తమైన అశోక్ రెడ్డి.. మరికొంతమంది రైతులతో కలిసి ఆ ట్రాకింగ్‌ను ఫాలో అయ్యాడు. ఓ బొలెరో వాహనంలో డ్రిప్ పైపులు తరలిస్తున్న దొంగలను చాకచక్యంగా పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. ఓ చిన్న యాప్ సహాయంతో రైతు



అశోక్ రెడ్డి చేసిన తెలివైన పనికి స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటే%ూ% రైతులు కూడా ఎంత దూకుడుగా తమ ఆస్తిని కాపాడుకోగలరో ఈ ఘటన తెలియజేస్తుంది.

# తెలంగాణలో కొత్తగా 15 నేషనల్ హైవేలు.. ఈ ప్రాంతాల మధ్యే, భూముల ధరలకు రెక్కలు



హైదరాబాద్: తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్) 15 కొత్త జాతీయ రహదారులను నిర్మించనుంది. మొత్తం 1,123 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్టులకు రూ.33 వేల కోట్లు ఖర్చు కానుంది. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారుల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు ఊతమిస్తుంది.తెలంగాణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రహదారులు కీలకం కాగా.. తెలంగాణలో కొత్తగా 15 జాతీయ రహదారులు నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) భారీ ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 కొత్త ఎన్‌హెచ్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో 12 పనులకు ఇప్పటికే డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను ఆహ్వానించింది. మిగిలిన మూడు పనులకు త్వరలో బిడ్‌లు పిలవనుంది.ఈ ప్రాజెక్టుల మొత్తం పొడవు 1,123 కిలోమీటర్లు కాగా.. ప్రాథమిక అంచనాల ప్రకారం దీనికి రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుంది. కన్సల్టెన్సీ నివేదికలు వచ్చిన తర్వాత త్వరలోనే పనులు ప్రారంభించి, రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పుంజుకోనుంది. ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. కొత్త పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ కల్పన కూడా జరగనుంది. రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా మెరుగుపడి, ప్రజలకు ప్రయాణాలు మరింత సురక్షితంగా, వేగంగా మారతాయి.

ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు

నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ (ఎన్‌హెచ్-63): నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రోడ్డు పనులు, బ్రిడ్జిల నిర్మాణం, బోధన్-నిజామాబాద్ సెక్షన్‌ను విస్తరించి వంతెనలు ఏర్పాటు.

జడ్చర్ల-కోదాడ (ఎన్‌హెచ్-167): జడ్చర్ల నుంచి కోదాడ వరకు నాలుగు వరుసల రహదారిగా నిర్మాణం, మహబూబ్‌నగర్ బైపాస్ రహదారి.

హైదరాబాద్-మెదక్ (ఎన్‌హెచ్-765డీ): హైదరాబాద్ ఓఆర్ఆర్-మెదక్ మధ్య నాలుగు లేన్ల రహదారి, మెదక్ బైపాస్ నిర్మాణం.

నకిరేకల్-తానంచర్ల (ఎన్‌హెచ్-365): నకిరేకల్-తానంచర్ల సెక్షన్‌లో రహదారి, బ్రిడ్జి నిర్మాణం, సూర్యాపేట-జనగామ మధ్య నాలుగు వరుసల రహదారి, ఖమ్మం-సత్తుపల్లి మధ్య రహదారి.

రుద్రంపూర్-భద్రాచలం (ఎన్‌హెచ్-30): రుద్రంపూర్-భద్రాచలం మధ్య నాలుగు వరుసల రహదారి, కొత్తగూడెం, పాల్వంచ బైపాస్‌ల నిర్మాణం.

మన్నెగూడ-రావులపల్లి (ఎన్‌హెచ్-163): మన్నెగూడ-రావులపల్లి మధ్య నాలుగు వరుసల రహదారి, హైదరాబాద్-భూపాలపట్నం మధ్య రహదారుల ఉన్నతీకరణ, వంతెనల నిర్మాణం.

కల్యాణ్-నిర్మల్ (ఎన్‌హెచ్-61): కల్యాణ్-నిర్మల్ సెక్షన్‌లో నాలుగు వరుసల రహదారి.

పరకాల-భూపాలపల్లి (ఎన్‌హెచ్-353సీ): పరకాల, భూపాలపల్లి బైపాస్ రహదారుల నిర్మాణం.

ఖమ్మం-వరంగల్ (ఎన్‌హెచ్-563): ఖమ్మం నుంచి వరంగల్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణం.

# ఫ్యూచర్ సిటీలో తొలి పారిశ్రామిక వాడ.. వెయ్యి ఎకరాల్లో.. రూ.1000 కోట్ల పెట్టుబడులతో

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీలో తొలి పారిశ్రామిక వాడ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. జపాన్ కంపెనీ మారుబేనీ సుమారు వెయ్యి ఎకరాల్లో రూ.1000 కోట్ల పెట్టుబడితో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 30 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి, మరియు రూ.5 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా. దీనికి భూమి కేటాయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. భూకేటాయింపులు అయిపోగానే.. మారుబేనీ సంస్థ పారిశ్రామిక వాడ శంఖుస్థాపన జరగనుందని అధికారులు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ నిర్మాణ పనులు వేగం పుంజుకుంటున్నాయి. ఫ్యూచర్ సిటీలో తొలి పారిశ్రామిక వాడ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన పనులు చకచకా సాగుతున్నాయి. త్వరలోనే ఫ్యూచర్ సిటీలో తొలి పారిశ్రామికవాడ ఏర్పాటు కానుంది. జపాన్ కంపెనీ మారుబేనీ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న తొలి పారిశ్రామిక వాడగా నిలవనుంది. ఫ్యూచర్ సిటీలో మారుబేనీ సంస్థ ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడకు భూకేటాయింపులపై ప్రభుత్వం దృష్టి



సారించింది. దీనికి సంబంధించి ఇటీవలే కంపెనీ ప్రతినిధులు.. ప్రభుత్వ అధికారులతో భేటీ అయ్యారు. సుమారు వెయ్యి ఎకరాల్లో.. రూ. 1,000 కోట్ల పెట్టుబడులతో మారుబేనీ పారిశ్రామిక వాడ ఏర్పాటు కానున్నట్లు తెలుస్తోంది.క్రితం సంవత్సరం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రైజింగ్ బృందం జపాన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన తొలి రోజే.. జపాన్ దిగ్గజ సంస్థ అయిన మారూబేనీతో తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో సుమారు రూ.1000 కోట్లతో పారిశ్రామికవాడ ఏర్పాటు చేసేందుకు ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరింది. అయితే తాజా సమాచారం ఏంటంటే.. మారుబేని సంస్థ ఫ్యూచర్ సిటీలో.. మరింత భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోందని తెలుస్తోంది.తొలుత ఫ్యూచర్ సిటీలో మారుబేనీ సంస్థ 600 ఎకరాల్లో పారిశ్రామికవాడ ఏర్పాటు చేస్తానంది. అయితే ఇప్పుడు మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంతో.. వెయ్యి ఎకరాలు కావాలంటుంది. దీంతో అధికారులు మారుబేనీ సంస్థకు భూ కేటాయింపులపై కసరత్తు మొదలు పెట్టారు. మారుబేనీ సంస్థకు కేటాయించేందుకు గాను.. యాచారం మండలం మేడిపల్లి, తాటిపర్తి, కుర్మిద్ద, నానక్‌నగర్ గ్రామాల్లో ఇప్పటికే సేకరించిన 1,100 ఎకరా భూమిని పరిశీలించారు. దీనిలో వెయ్యి ఎకరాలను మారుబేనీ సంస్థకు కేటాయించాలని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. గత నాలుగు రోజులు నుంచి ఈ భూములను సర్వే చేసి మ్యాపులను సిద్దం చేస్తున్నారు.

# Growing burden of ADHD in India

Attention Deficit Hyperactivity Disorder (ADHD), is the most common neurobehavioral disorder that affects about two-seven per cent of children around the world. These may consequently lead to long-term negative outcomes in terms of poor educational achievement, lack of employment opportunities and various forms of delinquency. While, socially, the presence of a super-active child can also raise the level of anxiety among others around them, creating tension in relationships between the child and its parents and between the child and siblings. Other adult ADHD-related mental issues such as emotional imbalances pose additional challenges — anger management problems, mood swings, depression, and an inability to cope with maintaining any relationship or workplace stability. Also common are behavioural issues that could involve any form of addiction, substance abuse, or chronic boredom. The prevalence study in Coimbatore, called “Prevalence of Attention Deficit Hyperactivity Disorder in Primary School Children,” suggested ADHD in children approximately 11.32 per cent, a number much higher than the global estimate. The highest prevalence was noted in children aged nine (26.4 per cent) and 10 (25 per cent).School-based and hospital data point to Indian ADHD prevalence varying from 4.7 per cent to 29.2 per cent. Many studies regarding child ADHD prevalence have spread throughout India’s broad territory. Numerous research studies demonstrating prevalence rates have adopted a limited geographic focus which led to significant variations among observations. Research in Dehradun (North India) revealed a prevalence of 11.8 per cent of ADHD diagnoses. Results showed the ADHD prevalence among primary school children was 5.7 per cent in Belagavi South Indian locale and two neighbouring towns in the same area stated a 2.3 per cent prevalence. Research evidence indicates the ADHD prevalence gap between different regions stems from the combination of lower regional awareness and greater cultural tolerance for development differences along with local treatment stigmatisation and resource availability and assessment techniques and research methodologies. In diagnosing ADHD, a combination of screening and testing may include a behavioural analysis through a Conners Rating Scale. Treatments include stimulant-free medication such as atomoxetine and different types of talk therapy like Cognitive Behavioral Therapy (CBT) as well.“Ethnic and cultural aspects have to be addressed when making such diagnoses, but education is of utmost importance. Indeed, the causes of ADHD are multifaceted and include genetic, neurobiological, and different environmental or psychosocial factors.”Obtaining a diagnosis for ADHD in children is a multi-step process requiring collaboration between several medical specialists, including pediatric neurologists and child psychologists. The procedure involves the following steps:

a. Medical history: Parents as well as teachers could serve as primary sources revealing information regarding the student’s academic performance and family’s medical background. This is necessary for an ADHD diagnosis.

b. Behavioral assessment: Standardised forms will be filled out by caregivers as well as teachers detailing the behaviour and symptoms of the child in different environments. These assessments help identify patterns of inattentiveness, hyperactive actions and impulsive behaviours.

c. Physical examination: A thorough medical checkup will be conducted to determine whether other conditions are present that may cause ADHD-like symptoms. The practitioner could determine general physical health and check for hearing or vision issues.

d. Psychological testing: These include measures of general ability and other psychological tests that encompass cognitive skill and behaviour.

The growing rate of ADHD in India calls for immediate action to combat the hurdles that come along with this condition. Undoubtedly, the lack of societal resources to tackle mental health leads to more stigma. Setting aside India’s social taboos on mental health would greatly aid with the ADHD problem and its ever-increasing weight on the country.

# Restore public trust in judiciary



With over five crore pending cases, opaque judicial appointments, and weak accountability, India’s justice system urgently needs reforms to restore public trustRecently, in March 2025, a cash scandal has rocked the Delhi High Court when a fire at Justice Yashwant Varma’s residence reportedly uncovered a large stash of cash, estimated by some to be as high as Rs 50 crore. It is worth trying to understand whether this is a rare case, or is it endemic. Let us recall a few other cases.One significant case involved Justice Soumitra Sen of the Calcutta High Court. In 2011, he became the first Indian judge to be impeached by the Rajya Sabha, for misappropriation of funds. Sen was accused of diverting approximately Rs 33 lakh while serving as a court-appointed receiver in a legal dispute, retaining the funds for personal use even after his elevation to the judiciary. He resigned before the Lok Sabha could impeach him. There was no criminal prosecution post-resignation.A 2012 RTI query revealed he retained post-retirement benefits, as no constitutional provision barred judges from resigning before impeachment completion.Another prominent instance is the 2009 cash-at-judge’s-door scandal involving Justice Nirmal Yadav of the Punjab and Haryana High Court.A bag containing Rs 15 lakh (was allegedly delivered to her residence, intended as a bribe to influence a case. Initially misdelivered to another judge, the incident sparked a Central Bureau of Investigation (CBI). It appears the trial is continuing. In 2010, former Law Minister Shanti Bhushan and his son stirred controversy by alleging in a Supreme Court affidavit that eight of the previous 16 Chief Justices of India (CJIs) were corrupt. This was in support of his son Prashant Bhushan who had stated that there was corruption at the highest levels of judiciary.While, he did not provide detailed evidence in public, the statement pointed to a perceived systemic issue at the highest levels. This claim was followed by contempt proceedings against the Bhushans. The court did not take the case to any conclusion. The 2012 “cash-for-bail” scandal implicated CBI Special Judge Talluri Pattabhirama Rao, who was arrested for accepting a Rs five crore bribe to grant bail to mining baron Gali Janardhan Reddy in an illegal mining case.This incident exposed corruption in the lower judiciary, where delays and discretionary powers often create opportunities for illicit payments. Following an adverse report, the Supreme Court Collegium recommended his transfer to his parent court, the Allahabad High Court.While official investigations are ongoing as of March 21, 2025, the incident has fueled public outrage and debates about accountability, with critics arguing that a mere transfer is insufficient punishment for such alleged corruption.This has the effect of transferring corruption from one court to another by judicial action, apart from trivialising the criminal offence. Other notable cases include the 2019 CBI investigation into Justice Narain Shukla of the Allahabad High Court, accused of receiving illegal gratification to favour a medical college in a case. He received no punishment.These instances reflect a range of corrupt practices. Systemic factors like the massive backlog of cases — over five crore pending in the various Courts — exacerbate corruption. Litigants often pay bribes to secure favourable hearing dates or expedite orders. The lack of transparency in judicial appointments, inadequate accountability mechanisms and the judiciary’s resistance to external oversight further compound the issue. For example, the in-house mechanism for addressing judicial misconduct, overseen by the Chief Justice of India, has been criticised as opaque and ineffective, with no FIR permitted against a judge without the CJI’s approval.The courts are not too enthusiastic about providing information in RTI. These cases and underlying issues illustrate that corruption in the Indian judiciary spans both lower and higher courts, driven by a mix of individual greed, systemic inefficiencies, and weak enforcement of ethical standards. Public perception, as noted in Transparency International’s 2013 Global Corruption Barometer (45 per cent of surveyed households viewed the judiciary as corrupt), continues to reflect this trend.The delays and adjournments in the courts make a fertile ground for corruption and arbitrariness. It is very easy and vitally necessary to correct these.

Here are three easy actions:

a) The average increase in the disposal of cases is about three to five per cent. The average vacancies in judicial appointments is over 20 per cent. If vacancies in sanctioned positions are filled, delays and backlogs would become history.

b) Article 14 guarantees equality before law. This is violated daily in our Courts. About 25per cent of cases are decided in less than a year whereas about 40 per cent languish for over three years. The simple principle of first in first out is violated widely.

c) Adjournments are a major bane of our courts. The law does not permit an adjournment because a lawyer is in another court. Most adjournments flout the law. We lack the ability if punishing wrongdoers if they have power or money.We can become amongst the top countries in terms of rule of law by very simple actions. Without this we cannot attain the position of a modern, advanced nation.

# Beyond DDT: India's push for eco-friendly alternatives amid global pressure


Dichloro Diphenyl Trichloroethane (DDT), a first-generation synthetic pesticide, has long carried a dual identity — once celebrated for its role in controlling malaria vectors and agricultural pests, yet increasingly criticised for its environmental persistence and health hazards. Widely used during and after World War II to combat mosquito-borne diseases, DDT became integral to agricultural and public health programs globally.However, its classification as a Persistent Organic Pollutant (POP) under the Stockholm Convention, owing to its persistency in the environment, tendency to bioaccumulate, and harmful effects on human and ecological health, has led to international efforts to restrict and phase out its use.India, a signatory to the Convention, remains committed to gradually eliminating DDT while exploring safer alternatives for vector control.Globally, DDT has saved millions of lives in its initial years of application. However, scientific studies increasingly highlight its declining effectiveness in controlling malaria and its contribution to toxic burdens in ecosystems.In the United States, concerns around its ecological impact surged following the publication of Rachel Carson's Silent Spring in 1962, which linked DDT use to biodiversity loss and cancer. Public pressure eventually led to its ban in the U.S. in 1972, marking a turning point in global pesticide regulation.In India, DDT's agricultural use was banned in 1972, but it continues to be manufactured for disease vector control, especially for export to malaria-prone African regions. In 2006, the World Health Organisation (WHO) permitted indoor residual spraying of DDT as a temporary measure until safer alternatives become accessible.Despite this allowance, rising concerns about DDT's persistence, mosquito resistance, and toxicity have accelerated the search for alternatives in India and beyond.Today, DDT is predominantly used in low-income households, raising concerns over unequal exposure. Improper use may contaminate agricultural produce, posing safety risks and trade barriers. Given its status as a POP, the Stockholm Convention restricts its use of vector control in the absence of effective alternatives.At the sixth Conference of the Parties (CoP-6), a global deadline for DDT phase-out by 2020 was proposed but blocked by India, underscoring the challenges faced by developing countries in transitioning to safer options. Since 2008, India has been the sole global producer of DDT after China ceased its production. Hindustan Insecticides Limited (HIL), a public-sector enterprise, continues to supply DDT for export (GEF 2022;Although India initially set 2024 as its phase-out deadline, this has now been extended to fulfil export obligations. India's roadmap for phasing out DDT remains a work in progress, especially given the limited availability of fully proven alternatives. In 2014, India received a 10-year extension for the transition and has now shifted its focus toward developing and commercialising sustainable solutions.Production of eco-friendly biopesticides is expected to begin by the end of 2025. Supporting this shift, India is currently implementing a GEF-funded project titled "Development and Promotion of Non-POPs Alternatives to DDT," in collaboration with UNIDO, UNEP, and key national ministries including MoEFCC, MoHFW, MoCF, WHO, and others.The project includes several components aimed at strengthening the country's capacity to replace DDT with sustainable alternatives. These include the development of Integrated Vector Pest Management (IVPM) training modules to enhance technical knowledge; standardisation and scale-up of neem-based pesticide formulations as biodegradable alternatives; development and large-scale production of Bt-based biopesticides for mosquito control; propagation of high-yielding neem cultivars through tissue culture techniques; and the manufacturing of Long-Lasting Insecticidal Nets (LLINs), which are treated with pyrethroid chemicals that kill mosquitoes upon contact. Together, these innovations represent a significant step forward in reducing reliance on DDT. However, the success of these alternatives hinges on effective commercialisation, strong policy support, and multisectoral collaboration.Scaling up production, encouraging widespread adoption, and integrating these measures into national vector control programs remain ongoing challenges. Additionally, active engagement from stakeholders — Government agencies, private industry, local communities, and research institutions — is currently limited and must be significantly improved for the initiative to succeed.India's phase-out of DDT has now been extended to accommodate continued export demands, with a renewed focus on shifting to safer biopesticides by late 2025. A coordinated approach that combines policy reform, scientific innovation, and inclusive stakeholder engagement is crucial to ensure a successful and sustainable transition. The UNEP-GEF project remains central to this

# AI Governance in India: Shaping ethical leadership

As the United States and China vie for supremacy in the global AI race, India is crafting a powerful alternative — an "AI for All" model rooted in democratic values, ethical governance, and inclusive innovationThe global race for artificial intelligence supremacy has become the most significant geopolitical contest of our time, all the while revolutionising global economic structures and diplomatic ties at an unprecedented pace. As the United States and China compete intensely for AI dominance, India is carving a distinctive "third way" — a uniquely Indian approach to AI governance that balances technological ambition with democratic values and inclusive growth. At this important historical moment, communication frameworks for emerging technologies have developed into complex narratives that form national identity and extend international influence beyond basic policy declarations.The rise of Artificial Intelligence has become a key factor influencing worldwide geopolitical dynamics and digital transformation. As nations face ethical and legal challenges around AI technology, India emerges as an exceptional leader ready to develop AI governance principles based on democratic values and inclusive innovation.In a growing digital asymmetry and market-driven strategies, India's ability to develop a balanced framework that protects citizen rights alongside technological progress represents a significant alternative with global implications. The paper examines India's developing institutional architecture alongside its multi-stakeholder ecosystem and policy frameworks to identify obstacles that need resolution to achieve this vision of ethical AI leadership in a contested digital future.

**The India Story**

At the AI Action Summit in Paris, Prime Minister Narendra Modi articulated a vision central to India's approach to artificial intelligence: "AI is developing at an unprecedented scale and speed. And being adopted and deployed even faster. There is also a deep inter-dependence across borders. Therefore, there is a need for collective global efforts to establish governance and standards, that uphold our shared values, address risks, and build trust." Analysts now refer to this balanced perspective as the foundation for "India's Techade," representing a decade where technology-driven innovation serves as a national strategic asset and priority.The establishment of IndiaAI Mission embodies this vision through its comprehensive ecosystem that drives AI innovation with strategic programs and partnerships spanning both public and private sectors. The architecture of the Mission rests on six interconnected pillars: embedding AI into governance systems for improved public service delivery; creating ethical frameworks that balance innovation and responsibility; building strong computational infrastructure; developing human capital through widespread AI skilling initiatives; boosting innovation through strategic intellectual property approaches; and leveraging data while respecting privacy concerns.Through these combined efforts, India establishes itself as a distinctive AI governance leader that integrates technological progress with democratic principles and inclusive growth to stand apart from Western market-driven models and state-controlled systems.The foundation of India's AI governance architecture has evolved through a strategic institutionalisation process that balances ambition with deliberate oversight. The 2018 National Strategy for Artificial Intelligence by NITI Aayog formally introduced "AI for All" as the main principle.Through the Ministry of Electronics and Information Technology (MeitY), the vision evolved into the IndiaAI Mission, which directs more than ?10,000 crore to develop domestic computing power, AI solutions for public services, and ethical standards incorporating Indian values and societal goals.The governance ecosystem continues to grow with the Telecom Regulatory Authority of India (TRAI) supporting the establishment of a dedicated Artificial Intelligence and Data Authority of India (AIDAI), which aims to unify regulatory supervision. Complementing these efforts, the Bureau of Indian Standards collaborates with the Telecommunication Engineering Centre to develop technical certifications and standardisation frameworks to promote ethical AI adoption.A wide variety of actors contribute to shaping AI governance in India. Public sector agencies establish strategic objectives while private companies handle implementation. The thriving startup



ecosystem, hosting over 3,000 AI startups, serves as a foundational force. The IITs, IIITs, and IISc offer both technical expertise and ethical guidelines.Civil society organisations conduct supervision activities and support data rights advocacy. International research collaborations further highlight India's growing involvement in transnational digital governance. The cooperative federal dimension of India's AI landscape adds another layer of adaptability. State Governments' involvement introduces a federal component. Localised AI projects like Maharashtra's pest management systems and Assam's school attendance tracking demonstrate improved public service delivery and contribute to a national integration strategy. State-level innovations solve regional problems while contributing to central policy learning.India approaches its policy-making with practical and progressive methods. MeitY's Responsible AI for All framework defines four principles: fairness, transparency, safety, and accountability. The IndiaAI Mission advances these through financial support and the establishment of "Safe & Trusted AI." The voice-based translation service Bhashini illustrates India's commitment to promoting digital public goods and linguistic inclusion. On the global stage, India serves as co-chair of the Global Partnership on AI (GPAI) and hosted the 2023 summit in New Delhi to endorse an AI governance system that prioritises inclusivity and human-centric values. During the 2025 Paris AI Action Summit, India endorsed a declaration backing ethical and open AI principles and reinforced its leading role in sustainable responsible AI development.

**Navigating through AI landscape**

Despite these achievements, India faces significant challenges. AI-generated misinformation and deepfakes stand out. Analysts express concerns about insufficient data protection regulations and consent protocols, particularly regarding facial recognition in public areas. Scholars recommend privacy protections tailored to industries and enforcement of transparency rules.Another concern is algorithmic bias, which can perpetuate discrimination in lending, hiring, and law enforcement. Due to India's varied socio-linguistic environment, AI systems demand diverse datasets. The digital divide remains a key concern. The unequal distribution of digital tools threatens marginalisation among rural communities. The IndiaAI FutureSkills program addresses this through skilling initiatives and AI labs across Tier 2 and Tier 3 cities, but substantial effort is needed to bridge the urban-rural gap.As India continues to develop its AI governance framework, it must balance technological advancement with ethics, democracy, and inclusion. This "Indian approach" represents a unique global pathway placing human welfare and inclusive growth at the core of technological advancement.India occupies a crucial position within the worldwide AI ecosystem. Its democratic values, digital framework, and broad vision position it to help develop a global AI system prioritising safety, inclusivity, and accountability. India's ability to apply its domestic governance achievements to global leadership depends on strong institutions, dynamic stakeholder engagement, and progressive policy strategies. The path forward demands inclusion and a firm dedication to public-interest AI. India stands as the primary digital innovation voice from the Global South and has a historic chance to define the global meaning of "AI for All."




Dolby ATMOS




# రోహిత్ ఇంకెంత కాలం? వన్డేలకూ అతన్ని కెప్టెన్ చేయండి



భారత జట్టు వన్డే ఫార్మట్ కేప్టెన్ రోహిత్ శర్మకు ఎర్త్ పడేలాగే కనిపిస్తోంది. అతని స్థానంలో వన్డే ఫార్మట్ కు కూడా కొత్త కేప్టెన్ ను సెలెక్ట్ చేయాలనే అభిప్రాయాలు ఊపందుకుంటోన్నాయి. దీనికి కారణం లేకపోలేదు. అండర్సన్- టెండుల్కర్ సిరీస్ లో టెస్ట్ కేప్టెన్ శుభ్ మన్ గిల్ సత్తా చాటడమే.ప్రస్తుతం టీమిండియాలో మూడు ఫార్మట్లకూ ముగ్గురు కేప్టెన్లు ఉన్న విషయం తెలిసిందే. వన్డేలకు రోహిత్, టెస్టులకు గిల్, టీ20లకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యాన్ని వహిస్తోన్నారు. వన్డే మినహా మిగిలిన ఫార్మట్లకు వీడ్కోలు పలికాడు రోహిత్. అతని స్థానంలో గిల్ కు జట్టు పగ్గాలు అందించాలనే డిమాండ్ తలెత్తుతోంది.మాజీ క్రికెటర్ కమ్ కామెంటేటర్ మహమ్మద్ కైఫ్ ఈ విషయంపై తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. రోహిత్ శర్మ నుండి వన్డే కేప్టెన్సీని అందుకోవడానికి శుభ్‌మన్ గిల్ సిద్ధంగా ఉన్నాడని అన్నాడు. ఇంగ్లండ్ సిరీస్ లో గిల్ అద్భుతంగా రాణించాడని, బ్యాటర్ గా, కేప్టెన్ గా సత్తా చాటాడని చెప్పాడు.గిల్ మొట్టమొదటి టెస్ట్ సిరీస్ ఇదే. కెప్టెన్‌గా సిరీస్ ను 2-2తో సమం చేయగలిగాడు. అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు లేని జట్టుతో గిల్ సిరీస్ ను డ్రా చేస్తాడని చాలా మంది ఊహించలేదు. ఈ విమర్శకులకు దీటైన సమాధానం చెప్పాడు.అతని నాయకత్వ లక్షణాలను కైఫ్ ప్రశంసించాడు. కెప్టెన్ కూల్ గా అభివర్ణించాడు. వన్డేలకు కూడా కెప్టెన్‌గా రోహిత్ శర్మ స్థానాన్ని గిల్ త్వరలో భర్తీ చేస్తాడని అన్నాడు. ఆ సమయం వచ్చిందనీ వ్యాఖ్యానించాడు. ఒత్తిడిలో కూడా గిల్ కూల్ గా నాయకత్వం వహించాడని, అదే జట్టును విజయం వైపు నడిపించిందని పేర్కొన్నాడు.రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఎంతకాలం కొనసాగుతాడో తెలియదని, గిల్ కు వన్డే కెప్టెన్సీ కూడా వస్తుందని కైఫ్ పేర్కొన్నాడు. వన్డే సారథిగా బాధ్యతలు స్వీకరించడానికి గిల్ సిద్ధంగా ఉన్నాడని పేర్కొన్నాడు. యువ ఆటగాళ్లు జట్టులో ఉన్నప్పుడు.. కేప్టెన్ అనేవాడు వాళ్లకు స్ఫూర్తినిచ్చేలా, బ్యాట్‌తో పరుగులు చేయాలి, కెప్టెన్‌గా కూడా బాగా రాణించాల్సి ఉంటుందని అది గిల్ చేసి చూపించాడని చెప్పాడుఇంగ్లాండ్ పై జరిగిన ఈ అయిదు టెస్ట్ మ్యాచ్ లల్లో 75.4 సగటుతో 754 పరుగులు చేశాడు గిల్. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. తొలి టెస్టులో అద్భుతమైన 147, రెండో టెస్టులో రెండు ఇన్నింగుల్లో కలిపి 430 పరుగులు (269, 161) సాధించాడు. నాలుగో టెస్టులో 103 పరుగులు చేశాడు.

# క్షమించండి.. టీమిండియాను తక్కువ అంచనా వేసా: కాంగ్రెస్ ఎంపీ

ఇంగ్లండ్ గడ్డపై చారిత్రాత్మక విజయాన్నందుకున్న శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియాకు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ క్షమాపణలు చెప్పారు. భారత చిరస్మరణీయ విజయాన్ని కొనియాడిన శశి థరూర్.. గిల్ సేనను తక్కువ అంచనా వేసినందుకు క్షమించాలని కోరాడు. ఇంగ్లండ్‌తో సోమవారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆఖరి పోరులో పడిలేచిన టీమిండియా .. మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో గెలుపొందింది.374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. 374 పరుగుల లక్ష్యచేధనలో ఇంగ్లండ్ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 76.2 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది. దాంతో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులే అవసరమయ్యాయి.శశి థరూర్ సైతం భారత ఓటమి తప్పదని భావించి, విరాట్ కోహ్లీ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ట్వీట్ చేశారు. ఈ దేశానికి కోహ్లీ అవసరం ఉందని, రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలని కోరాడు. 'ఈ సిరీస్‌లో కొన్నిసార్లు విరాట్ కోహ్లీ లేని లోటు నాకు స్పష్టంగా కనిపించింది. మరీ ముఖ్యంగా ఈ మ్యాచ్‌లో అతన్ని నేను చాలా మిస్సయ్యాను. అతని పట్టుదల, దూకుడు, మైదానంలో సహచర ఆటగాళ్లను ఉత్సాహపరిచే అతని విధానం, అతని అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇవన్నీ ఈ సిరీస్‌లో ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలని అతన్ని కోరడం ఇప్పటికే ఆలస్యమైందనుకుంటా..? విరాట్.. ఈ దేశానికి నువ్వు కావాలి.'అని శశి థరూర్ ట్వీట్ చేశారు.


# ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మృణాల్.. బుట్ట సర్దాల్సిందేనా?



హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది.పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది.సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బజ్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది. దాంతో వారంలోపే డిజాస్టర్ మూవీగా తేలిపోయింది ఈ సినిమా.ప్రస్తుతం ఈమె ఆశలన్నీ అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాపైనే ఉన్నాయి. సాధారణంగా అడివి శేష్ సినిమాలు అంటే మంచి కంటెంట్ తో వస్తాయని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఆయన నుంచి వచ్చిన గూఢచారి , హిట్ 2 వంటి చిత్రాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మొదట ఈ సినిమాలో శృతిహాసన్ కథానాయికగా ఎంపిక అయ్యి.. కొంత భాగం షూటింగ్ కూడా పూర్తి చేశారు. కాకపోతే శృతిహాసన్ వరుస సినిమాల బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ సినిమాకి డేట్ కేటాయించలేకపోయింది. ఫలితంగా సినిమా నుండి తప్పుకుందని అడివి శేషు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇప్పుడు ఆ ఛాన్స్ మృణాల్ ఠాకూర్ కి వచ్చింది. మరి ఈ సినిమాతో నైనా కం బ్యాక్ ఇస్తుందా? ఒకవేళ ఈ సినిమా బెడిసి కొడితే ఇక బుట్ట సర్దాల్సిందేనా ? అనే అనుమానాలు కూడా ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మరి ఈ ఒక్క సినిమాపై ఆశలు పెట్టుకున్న మృణాల్ కి ఎలాంటి ఫలితం లభిస్తుందో చూడాలి.

# ఎల్లమ్మపై తమ్ముడు ప్రభావం?

రీసెంట్ గా తమ్ముడు సినిమాతో దారుణమైన డిజాస్టర్ ను అందుకున్న నితిన్ కెరీర్ ప్రస్తుతం చాలా డల్ గా నడుస్తుంది. అ..ఆ సినిమా తర్వాత నితిన్ ఇప్పటివరకు చాలా సినిమాలు చేసినప్పటికీ వాటిలో భీష్మ తప్ప మరోటి హిట్ అవలేదు. మధ్యలో చేసిన చెక్, రంగ్‌దే, మ్యాస్ట్రో, మాచర్ల నియోజకవర్గం, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్ అవన్నీ ఫ్లాపులుగా నిలిచినవే.మధ్యలో మంచి డైరెక్టర్లతో సినిమాలు చేసినా ఏవీ నితిన్ కు హిట్ ను అందించలేదు. అయితే ప్రస్తుతం నితిన్ చేతిలో రెండు సినిమాలుండగా వాటిపైనే నితిన్ కెరీర్ డిపెండై ఉంది. అందులో ఒక సినిమా బలగం ఫేమ్ వేణు ఎల్దండి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఎల్లమ్మ కాగా ఇంకోటి తనకు ఇష్క్ లాంటి బ్లాక్ బస్టర్ ను అందించిన విక్రమ్ కె. కుమార్ తో సినిమా.అయితే తమ్ముడు సినిమా ఎఫెక్ట్ తో ఎల్లమ్మ సినిమా కాస్త వెనక్కి వెల్లిందని, నితిన్ తర్వాత చేయబోయే సినిమా విక్రమ్ తోనే అని వార్తలు వినిపిస్తున్నాయి. ఇష్క్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై మంచి అంచనాలుండటం సహజమే. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో నితిన్ హార్స్ రైడర్ గా నెవర్ బిఫోర్ లుక్ లో కనిపించనున్నాడని అంటున్నారు.ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఈ మూవీ భారీ బడ్జెట్ తో రూపొందనుందని, నితిన్ కెరీర్లోనే ఎక్కువ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కనుందని అంటున్నారు. నితిన్ వరుస ఫ్లాపుల్లో ఉన్నప్పటికీ నిర్మాతలు ఈ కథపై నమ్మకంతో ఖర్చు విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనుకుంటున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ను మొదలుపెట్టి 2026లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నారట. ఈ చిత్రానికి స్వారీ అనే టైటిల్ ను మేకర్స్ పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వచ్చే వీలుంది.



# స్టార్ హీరోల పాలిట స్వేచ్ఛాయుత డైరెక్టర్!



స్టార్ హీరోలకు స్టోరీలు చెప్పి ఒప్పించడం అంత సులభం కాదు. ఈ ప్రోసస్ లో హీరో-డైరెక్టర్ మధ్య కొంత ట్రావెలింగ్ అనేది ఉంటుంది. హీరోలు కూడా కథల్లో భాగస్వామ్యం అవుతుంటారు. కథలో అవసరమైన మార్పులు చేర్పులపై కొన్ని సూచనలు, సలహాలు ఇస్తుంటారు. హీరోతో డైరెక్టర్ మింగిల్ అయితే పర్వా లేదు. ఇద్దరి మధ్య ఎలాంటి ఇబ్బంది ఉండదు. సాఫీగా ప్రాజెక్ట్ ముందుకెళ్లిపోతుంది. అలా కనుక జరగ లేదంటే? క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా ఆటంకాలు తప్పవు. ఒక్కసారి ఇలాంటి డిఫరెన్సెస్ తలెత్తితే కుదురుకోవడం అన్నది అతి కష్టమైన పని.ఇష్టం లేకపోయినా రాజీ పడాల్సిన పరిస్థితులు డైరెక్టర్ కు ఎదురవుతుంటాయి. తాను అనుకున్నది ఒకటైతే...మరోలా వస్తుంది? అన్న భావన రిలీజ్ వరకూ డైరెక్టర్ ని వెంటాడుతూనే ఉంటుంది. సినిమా హిట్ అయితే పర్వాలేదు. లేదంటే? తర్వాత అదే హీరోతో సినిమా చేయాలంటే వందసార్లు ఆలోచిం చాల్సిన పరిస్థితులు ఏర్పడుతుంటాయి. అలాగని హీరోలను తక్కువ చేయడానికి లేదు. ఎందుకంటే నటులుగా ఎన్నో పాత్రలు పోషించిన అపార అనుభవంతోనే మార్పులు సూచిస్తుంటారు.చాలా సందర్భాల్లో వర్కౌట్ అవుతుంది. కొన్ని సందర్భాల్లో ఫెయిలవుతుంది. ఆ కారణంగా హీరోలనే టార్గెట్ చేయాల్సిన పనిలేదు. ఇక్కడ ఎవరి భయాలు వారికి ఉంటాయి. తాజాగా ఈ అంశంపై యంగ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఆయన కూడా హీరోల పాలిట డైరెక్టర్ గానే మాట్లాడారు. ఒక్కోసారి హీరోల ఐడియాలు కూడా జత కలిసినప్పుడు ఆ కలయిక కథని మరింత గొప్పగా మారుస్తుందన్నారు. దాన్ని చాలా మంచి పరిణామంగా వర్ణించారు.తన కథల విషయం లో హీరో ఎప్పుడూ యాక్టివ్ గా పాల్గొనడం గొప్పగానే భావిస్తానన్నారు. తన సినిమా హీరోలకు కథల విషయంలో పూర్తి స్వేచ్ఛ ఉంటుందని...అభిప్రాయాలు పంచుకోవడంలో తప్పేముంది అన్న భావన వ్యక్తం చేసారు. తాను అనుకున్న పాయింట్ కంటే హీరో పాయింట్ ఆఫ్ వ్యూలో అదే కథ కనెక్ట్ అయితే? అక్కడ హీరో సక్సెస్ అయినట్లే కదా? అన్నారు. ఆ రకంగా ఆలోచిస్తే కరెక్టే కదా అన్నారు. అయితే హీరో సూచించే మార్పులు ఏవైనా కథని డీవియేట్ చేయకుండా ఉన్నప్పుడే సాధ్యపడుతుందన్నారు.అలా జరగలేదంటే చిన్న పాయింట్ కూడా కథా స్వరూపాన్ని మార్చేస్తుందని అంచనా పూర్తిగా తారుమారవుతుందన్నారు. అయితే గౌతమ్ కనెక్ట్ అయినట్లు చాలా మంది డైరెక్టర్లు కనెక్ట్ అవ్వలేరు. అందరూ ఈ పాలసీని అంగీకరించరు. రాంగోపాల్ వర్మ, పూరిజగన్నాథ్, కొరటాల శివ లాంటి వారు హీరోలతో మింగిల్ అవ్వరు. గతంలో తమకెదురైన అనుభవాల దృష్ట్యా కథల్లో హీరోలు వేళ్లు పెట్టకపోవడమే మంచిదని అభిప్రాయపడ్డారు. కొంత మంది డైరెక్టర్లు స్టోరీలు సిద్ధం చేసిన తర్వాత ఆ కథకు ఎవరు సరితూగుతారో? వారినే ఎంపిక చేస్తారు.మరికొంత మంది హీరో ఇమేజ్ ఆధారంగా స్టోరీలు సిద్ధం చేస్తుంటారు. చాలా మంది దర్శకులు హీరోల భాగస్వామ్యాన్ని స్వాగతించలేని విధంగా ఉంటారు. క్రియేటివ్ డిఫరెన్స్ కారణంగా ఆగిపోయిన సినిమా లెన్నో. ఆ మధ్య కొరటాల ఎవరి పని వారు చేస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని....అలా కాకుండా మధ్యలో కాళ్లు..వేళ్లు పెడితేనే సమస్యలు తలెత్తుతాయని అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM